ఈనాడు
చిత్తూరు
బుధవారం 16 ఆగస్టు 2017 16 పేజీలు

యంత్రాంగంలో విజయోత్సాహం

ఈనాడు-తిరుపతి : తిరుపతిలో తొలిసారి నిర్వహించిన స్వాతంత్ర్య ఉత్సవాలు విజయవంతంగా ముగియడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. కవాతు నుంచి వాహన విన్యాసాలు, కళా ప్రదర్శనలు అనుకున్నవి అనుకున్నట్లుగా జరగడంతో యంత్రాంగంలో ఉత్సాహం నెలకొంది. కార్యక్రమం ముగిసిన తర్వాత ఉద్యోగులు పరస్పరం అభినందనలు తెలుపుకున్నారు. తొలి నుంచి జిల్లా కలెక్టర్ పి.ఎస్.ప్రద్యుమ్న ఈ పనులను పర్యవేక్షిస్తూ

... మిగతా ✦ 7లో

జన్మభూమికి ప్రణామం



ప్రసంగిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

ప్రగతి శ్రీకారం

- తిరుపతి అభివృద్ధికి రూ.67 కోట్లు
- సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేస్తాం
- రహదారులకు మహర్దశ
- దేవాలయాలతో పర్యాటక శోభ
- సరికొత్త 'చిత్తూరు' ఆవిష్కరణ
- ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు

'నా జన్మభూమి ఎంత అందమైన దేశమూ..' అన్నట్లుగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాతృగడ్డపై మమకారాన్ని చాటుకున్నారు. చిత్తూరు జిల్లా ఘనతను ఘనంగా చాటిచెప్పారు. గుడులు, బడులు, గిరులు, ఝురులు, గనులు, వనాలు, పొలాలు.. ఇలా సకల సంపదల నిలయమంటూ ఇక్కడి వనరుల జాబితాను వల్లె వేశారు. ఆ వనరులనే ప్రగతి చోదకాలుగా మలుచుకొని ప్రగతి పథాన పయనింపజేస్తానని ప్రతినబూనారు. 71వ స్వాతంత్ర్య వేడుకల రాష్ట్రస్థాయి సంబరాలకు తొలిసారి ఆతిథ్యమిచ్చిన తిరుపతిపై వరాల జల్లు కురిపించారు. ఈ ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా హాజరైన ముఖ్యమంత్రి.. నగరంలోని తారకరామ మైదానంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దినేశ్‌కుమార్, డీజీపీ సాంబశివరావుతో కలిసి జాతీయ జెండాను ఎగరవేశారు. అనంతరం ప్రసంగిస్తూ ఈసారి ఉత్సవాలకు తిరుపతిని వేదికగా ఎంచుకోవడం వెనకున్న ఆంతర్యాన్ని వివరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రసంగం ఆయన మాటల్లోనే...

ఈనాడు-తిరుపతి, చిత్తూరు

తిరుపతి నగరపాలక సంస్థలో విలీనమైన ఎమ్మార్‌పల్లి, రాజీవ్‌నగర్, తిమ్మినాయుడుపాలెంలను అభివృద్ధి చేసేందుకు రూ.67 కోట్లు మంజూరు చేస్తున్నాం. త్వరలోనే ఆ నిధులతో పనులు ప్రారంభిస్తాం. ఇప్పటికే తిరుపతిని ఆకర్షణీయ నగరంగా కేంద్రం ప్రకటించింది. అది సరిపోదు. తిరుపతిని స్మార్ట్ సిటీ ప్లస్‌గా తీర్చిదిద్దుతాం. ఇవ్వాల్టి వేదిక అయిన తారకరామ మైదానంలో తారురోడ్డు నిర్మించారని కొందరు బాధ పడుతున్నారు. అయితే.. త్వరలోనే దీన్ని అత్యుత్తమ మైదానంగా తీర్చిదిద్దేందుకు

... మిగతా ✦ 7లో



తనువో.. ధనువో!

అబ్బురపర్చిన యోగా విన్యాసం



వందన స్వీకారం

పోలీసుల గౌరవ వందనం స్వీకరిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు



కళా శిఖరం

తిరుపతి కళాకారిణి కూచిపూడి నృత్య ప్రదర్శన

దీప ఆకారం

కనువిందు చేసిన సాంస్కృతిక ప్రదర్శన

తరలొచ్చిన బృందావనం



శ్రీకృష్ణాష్టమి సందర్భంగా తిరుపతిలోని ఇస్కాన్ ఆలయం భక్తులతో కిటకిటలాడింది. సాయంత్రం ఉట్లోత్సవంలో యువత ఉత్సాహంగా పాల్గొన్నారు.

✦ 6లో

గుడ్డుకు.. రంగుపడింది

- మధ్యాహ్న భోజనానికి తక్కువ ధరకే సరఫరా
- వారానికో రంగుతో పంపిణీ

- ప్రభుత్వ పాఠశాలలు : 4,795
- ప్రాథమిక : 3,700
- ప్రాథమికోన్నత : 483
- ఉన్నత : 612
- విద్యార్థుల సంఖ్య : 3.20లక్షలు
- రూ.2.35లకే కోడిగుడ్డు

ఉచితంగా విద్యాబోధన, దుస్తులు, పాఠ్యపుస్తకాలు, పౌష్టికాహారం తదితర వసతుల కల్పనతో ప్రభుత్వ విద్యపై ఆసక్తి పెరుగుతుందని ప్రభుత్వ ఆలోచన. అలాగే పాఠశాలల్లో చదువుకునే విద్యార్థుల ఆరోగ్యంపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టిసారించి.. గతంలో ఎన్నడూలేని విధంగా మధ్యాహ్న భోజన పథకానికి రూ.750కోట్లు కేటాయించింది. ఇందులో భాగంగా ప్రతి పాఠశాలలోనూ వారానికి మూడు కోడిగుడ్లు అందించాలని నిర్ణయించింది. విద్యార్థులకు రంగులు అద్దిన గుడ్లను సరఫరా చేయనున్నారు. ఆ వారంలో ఇచ్చిన రంగు గుడ్డు మరుసటి వారం ఇవ్వకుండా రంగులను పాఠశాల విద్యాశాఖ ప్రకటించింది. గుడ్లను అందజేసే ప్రక్రియను ఏజెన్సీలకు అప్పగించారు.

- న్యూస్‌టుడే, చిత్తూరు విద్య



... వివరాలు ✦ 7లో

శకటం.. ప్రగతి పథం..



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గృహనిర్మాణశాఖ ప్రదర్శించిన శకటం

తిరుపతి(ఎస్వీ విశ్వవిద్యాలయం), న్యూస్‌టుడే: నవ్యాంధ్రప్రదేశ్ అభివృద్ధి ఓవైపు.., ప్రజా సంక్షేమం మరోవైపు.., రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధిలో విద్య, వ్యవసాయం, పారిశ్రామికం, వైద్యం, పర్యాటకం, సాంస్కృతికం అత్యంత కీలకమైనవి. ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలకు అద్దం పట్టేలా ఎంతో ఆకర్షణీయంగా రూపొందించిన 'ప్రగతి శకటాల' ప్రదర్శన 71వ స్వాతంత్ర్య వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

వ్యవసాయ, ఉద్యానశాఖ: రైతన్నల్లో ఆత్మస్థైర్యాన్ని పెంచి రుణవిముక్తితో ప్రతి రైతు నూతన ఉత్తేజంతో ముందుకు సాగాలని, 'లాభసాటి వ్యవసాయం-కరువు రహిత రాష్ట్రం' అనే నినాదంతో వ్యవసాయ, ఉద్యానవన శాఖ శకటం పలు పథకాలను, కార్యక్రమాలను ప్రదర్శించింది.

స్మార్ట్ సిటీ-అమరావతి: రాజధాని అమరావతిలో ప్రశాంత కాలుష్య రహిత వాతావరణం, ప్రజా రవాణా వ్యవస్థ, విద్యుత్ బస్సులు, అధునాతన వీధి దీపాలు, సమర్థంగా నిఘా, నది, కాలువలు, రంగు రంగుల పూదోటలు, సైకిల్ ట్రాక్‌లు, కాలినడక బాటలు పెద్దఎత్తున నిర్మించడం తదితర అభివృద్ధి ప్రణాళికలను ప్రదర్శనలో పేర్కొన్నారు.

సర్వశిక్ష అభియాన్: బాలిక విద్యను ప్రోత్సహించడానికి విశేషంగా కృషి చేస్తోంది. సర్వశిక్షా అభియాన్ ఈ దిశగా చేపట్టే వివిధ కార్యక్రమాలను, పథకాలను ఈ శకటంలో ప్రదర్శించారు.

అటవీశాఖ: 'వనం-మనం' వనమహోత్సవం నిర్వహిస్తూ, 'ప్రకృతి పిలుస్తోంద'న్న నినాదంతో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ అటవీశాఖ ముందుకెళ్తున్నట్లు ఈ శాఖ ప్రదర్శించిన శకటం ద్వారా తెలియజేశారు.

పట్టణ, గ్రామీణ గృహ నిర్మాణం

పేదలకు పక్కా ఇళ్లు ఇవ్వాలన్న ప్రభుత్వ సంకల్పంలో భాగంగా 'ఎన్టీఆర్ హౌసింగ్' కార్యక్రమానికి శ్రీకారం చుట్టి 7.62లక్షల మందికి కొత్త గృహాలను కేటాయించారు. పట్టణ, గ్రామీణ గృహ నిర్మాణ కార్యక్రమాలు, వాటి అమలుపై ఆ శాఖ రూపొందించిన ఈ శకటం ప్రగతికి సంకేతంగా నిలిచింది.

వైద్యఆరోగ్యశాఖ

రాష్ట్రాన్ని ఆరోగ్యాంధ్రప్రదేశ్‌గా మార్చాలనే ప్రధాన లక్ష్యంతో ప్రభుత్వం వివిధ పథకాలను ప్రారంభించింది. ఈ లక్ష్యాలను ప్రతిబింబించేలా రూపొందించిన ఈ శకటం ద్వారా వైద్య ఆరోగ్య శాఖ తన పథకాలను ప్రదర్శించింది.

గ్రామీణ పేదరిక నిర్మూలన, గ్రామీణాభివృద్ధి

ఉపాధి అవకాశాల కల్పనే ధ్యేయంగా గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి స్వయం సహాయక సంఘ సభ్యురాలి కుటుంబం నెలకు పదివేల రూపాయలు సంపాదించాలనే లక్ష్యంతో ఈ శాఖ అమలు చేస్తున్న ప్రణాళికలను శకటం ద్వారా తెలియజేశారు.

స్వచ్ఛ ఆంధ్ర మిషన్

ప్రధాని నరేంద్రమోదీ పిలుపుతో 2014లో స్వచ్ఛ భారత్ మిషన్ ప్రారంభమైంది. రాష్ట్రంలోని 110పట్టణాలు, 3,592 గ్రామ పంచాయితీలు బహిరంగ మలమూత్ర విసర్జన రహిత ప్రాంతాలుగా మారాయని శకటం ద్వారా తెలిపారు. స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ పరిపూర్ణంగా సాకారమయ్యేలా ఈ మిషన్ చేపడుతున్న కార్యక్రమాలు ఈ శకటం ద్వారా ప్రదర్శించారు.

పర్యాటకం- సాంస్కృతిక శాఖ: సుసంపన్నమైన సాంస్కృతిక వారసత్వం, సుశోభితమైన పర్యాటక ప్రదేశాలతో కళ, సంగీతం, నిర్మాణ కౌశల్యంతో అమరావతి కేంద్రంగా ఆంధ్రప్రదేశ్ ప్రపంచఖ్యాతి పొందుతోందని ఈ శాఖ శకటం తెలియజేసింది.

తిరుమల తిరుపతి దేవస్థానములు: తితిదే ఏర్పాటు చేసిన ఈ శకటంపై నాలుగు కాళ్ళ మండపంలో కొలువైఉన్న శ్రీవారి ఉత్సవ విగ్రహాలను, వేంకటేశ్వరుని నేత్రదర్శనం నేపథ్యంలో ప్రదర్శించారు. మనగుడి, శిల్పకళాశాల, ప్రాణదాన ట్రస్ట్, బర్డ్ ఆస్పత్రి, అన్నప్రసాదం, గోసంరక్షణశాల, శ్రవణం.. ఇలా పలు పథకాలను ప్రతిబింబించేలా శకటం నిర్మితమైంది.

జలవనరులశాఖ

జలవనరులను సంరక్షించుకోవడమే కాకుండా వాటిని పెంపొందించడం ద్వారా పర్యావరణాన్ని కాపాడుతూ, కరువు రహిత 'హరితాంధ్రప్రదేశ్'ను నిర్మించేందుకు జలవనరుల శాఖ చేపడుతున్న కార్యక్రమాలు, పథకాలను వివరించడం ఈ శకటం ముఖ్య ఉద్దేశం. ఆంధ్రప్రదేశ్ జీవనాడి పోలవరం ప్రాజెక్టు, పట్టిసీమ, నదుల అనుసంధానం తదితర అంశాలు ఇందులో ప్రతిబింబించాయి.

సంక్షేమశాఖలు: ప్రభుత్వం సంక్షేమ రంగానికి పెద్దపీట వేస్తోందని ఈ శాఖ శకటం పేర్కొంది. 'దుల్హన్ పథకం', 'చంద్రన్న రంజాన్ తోఫా', 'అన్న అమృత హస్తం' పథకాలను బలోపేతం చేస్తున్నట్లు వివరించారు.

రైల్వేస్టేషన్ వద్ద వ్యక్తి మృతి



గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం

రైల్వేస్టేషన్ (రేణిగుంట), న్యూస్‌టుడే: రేణిగుంట రైల్వేస్టేషన్ పార్సిల్ కార్యాలయం వద్ద మంగళవారం తెల్లవారిజామున గుర్తుతెలియని ఒక వ్యక్తి మృతి చెందినట్లు జీఆర్‌పీ పోలీసులు తెలిపారు. 35-40 ఏళ్ల మధ్య వయసు గల వ్యక్తి ఇక్కడ రాళ్లపై పడి రక్తస్రావమై మృతి చెందినట్లు వెల్లడించారు. నల్లరంగు టీషర్టు, జీన్స్ ప్యాంట్ ధరించి ఉన్నాడని, మృతదేహాన్ని రుయా ఆస్పత్రిలో ఉంచినట్లు హెడ్ కానిస్టేబుల్ రంగయ్య తెలిపారు.

నేడు భాషా పండితుల బదిలీ

ఆగిన తెలుగు పండితుల కౌన్సెలింగ్

చిత్తూరు (విద్య), న్యూస్‌టుడే : భాషా పండితుల బదిలీ కౌన్సెలింగ్ నేటి మధ్యాహ్నం 2గంటలకు నిర్వహిస్తున్నట్లు డీఈవో శామ్యూల్ తెలిపారు. తెలుగు పండితులు మినహా మిగిలిన హిందీ, ఉర్దూ, తమిళ పండితులకు చిత్తూరులోని పీసీఆర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణంలో బదిలీ ప్రక్రియ నిర్వహించనున్నామన్నారు. ప్రభుత్వ, జడ్పీ పాఠశాలల్లో పనిచేస్తున్న వారిలో హిందీ 257మంది, తమిళం ముగ్గురు, ఉర్దూ పండితులు 16మందికి కౌన్సెలింగ్ నిర్వహిస్తామన్నారు. ఒకటి రెండు రోజుల్లో తెలుగు పండితుల బదిలీలు చేపట్టడానికి చర్యలు తీసుకుంటున్నామని ఆయన పేర్కొన్నారు.

'చెలిమిచేన్లు జలపాతం' వద్ద

లోయలో పడి ఇద్దరి దుర్మరణం

మృతులు తమిళనాడువాసులు



అరుల్‌కుమార్ మృతదేహం

రామకుప్పం (శాంతిపురం), న్యూస్‌టుడే: రామకుప్పం మండల పరిధి వీర్నమల అటవీ ప్రాంతంలోని చెలిమిచేన్లు జలపాతం వద్ద సోమ, మంగళవారాల్లో సంభవించిన రెండు ప్రమాదాల్లో ఇద్దరు వ్యక్తులు మృతి చెందారు. మంగళవారం జరిగిన సంఘటనకు సంబంధించి పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. తమిళనాడు పరిధి వాణియంబాడి పరిసర గ్రామం ఉదయేంద్రానికి చెందిన అరుల్‌కుమార్ (35) అక్కడి పాలిటెక్నిక్‌లో అధ్యాపకుడు. ఆయన తన స్నేహితులతో కలిసి మంగళవారం చెలిమిచేన్లు జలపాతం సందర్శనకు వచ్చారు. జలపాతం వద్ద స్నానం చేసిన అనంతరం.. సెల్ఫీ తీసుకోవడానికి రాతిబండ పైకి చేరుకునే ప్రయత్నంలో పట్టు తప్పి సుమారు 200 అడుగుల లోయలోకి పడిపోవడంతో తీవ్రంగా గాయపడి మృతి చెందారు. సమాచారం అందుకున్న రామకుప్పం ఎస్సై సురేష్ బాబు, పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించారు. అరుల్‌కుమార్ మృతదేహానికి కుప్పం ప్రభుత్వాస్పత్రిలో శవపరీక్ష నిర్వహించి కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. మరో సంఘటనలో తమిళనాడులోని ఆంబూరు పరిసర ప్రాంతానికి చెందిన ఓ బృందం సోమవారం జలపాతాన్ని వీక్షించడానికి వచ్చింది. జలపాతం ఎగువ ప్రాంతంలో స్నానం చేస్తుండగా ఓ వ్యక్తి పట్టుతప్పి లోయలోకి పడిపోవడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. మృతుడి సహచరులు ఈ సంఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేయకుండా మృతదేహాన్ని తీసుకొని వెళ్లిపోయారని పేర్కొన్నారు.

పట్టు తప్పితే ప్రాణాపాయం

వీర్నమల పంచాయతీ పరిధిలోని దట్టమైన అటవీ ప్రాంతంలో చెలిమిచేన్లు జలపాతం ఉంది. గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు జలపాతం ఉద్ధృతంగా ప్రవహిస్తోంది. జలపాతాన్ని వీక్షించడానికి ఆంధ్రప్రదేశ్, తమిళనాడుల నుంచి నిత్యం వందల సంఖ్యలో జనం వస్తున్నారు. జలపాతం వద్ద దాదాపు 200 అడుగుల లోతున లోయ ఉంది. జలపాతాన్ని వీక్షించడం, స్నానాలు చేసే సందర్భంలో ఏమాత్రం పట్టు తప్పినా ప్రమాదాలకు గురవడం ఖాయమని స్థానికులు చెబుతున్నారు. ఇదే సందర్భంలో మందుబాబులు కూడా జలపాతం సందర్శనకు వస్తుండటం వల్ల అనర్థాలు జరుగుతున్నాయని అంటున్నారు. సంబంధిత అధికారులు స్పందించి జలపాతం వద్ద ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాల్సిందిగా స్థానికులు కోరుతున్నారు.

కారు ఢీకొని విద్యార్థి మృతి

మరో ఇద్దరికి గాయాలు



ప్రమాదంలో మృతి చెందిన విద్యార్థి విజయ్



గాయాలైన విద్యార్థిని ప్రియ

నిండ్ర, న్యూస్‌టుడే: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు సైకిళ్లలో వెళుతున్న విద్యార్థులను కారు ఢీ కొనడంతో విజయ్(14) మృతి చెందగా మరో ఇద్దరు విద్యార్థినులు గాయపడ్డారు. ఈ సంఘన మండల కేంద్రం నిండ్ర విద్యుత్తు ఉపకేంద్రం వద్ద మంగళవారం ఉదయం చోటు చేసుకుంది. నిండ్ర ఎస్సై నరేంద్ర కథనం మేరకు.. విజయపురం మండలం ముత్తప్పరెడ్డి కండ్రిగ గ్రామానికి చెందిన కాంత, గోవిందరెడ్డి దంపతుల కుమారుడు విజయ్. 9వ తరగతి చదువుతున్నాడు. సంపూర్ణమ్మ, కన్నెప్ప రెడ్డి దంపతుల కుమార్తె ప్రియా 10వ తరగతి చదువుతుంది. పూర్ణిమ, కేశవులు దంపతుల కుమార్తె జలజ 10వ తరగతి చదువుతోంది. వీరు ముగ్గురూ నిండ్ర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్నారు. మంగళవారం ఉదయం పాఠశాలలో నిర్వహించే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు సైకిల్‌పై బయలుదేరారు. బెంగళూరు నుంచి వస్తున్న కారు వెనుకవైపు నుంచి ఢీ కొనడంతో విజయ్ తలకు తీవ్రగాయాలయ్యాయి. ఇద్దరు విద్యార్థినులను స్వల్పగాయాలయ్యాయి. స్థానికులు మండల స్థాయి అధికారులకు సమచారం చేరవేయడంతో స్పందించిన తహసీల్దారు బాబు, స్థానికులు పీహెచ్‌సీకి తీసుకెళ్లి ప్రథమ చికిత్సలు చేయించారు. పరిస్థితి విషమించడంతో విజయ్‌ను నగరి ప్రభుత్వ ఏరియా వైద్యశాలకు 108లో తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. ప్రమాదానికి గురైన కారును పోలీసులు కృష్ణాపురం వద్ద అదుపులోకి తీసుకుని పిచ్చాటూరు పోలీస్టేషన్‌లో అప్పగించి కేసు దర్యాప్తు చేస్తున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయిని మనోహరమ్మ సమక్షంలో ఉపాధ్యాయుల బృందం విద్యార్థి మృతికి సంతాపం తెలిపారు.

స్వాతంత్ర్య వేడుక.. సాంస్కృతిక దీపిక..

తిరుపతి(ఎస్వీ విశ్వవిద్యాలయం), న్యూస్‌టుడే: తారకరామ క్రీడామైదానంలో మంగళవారం నిర్వహించిన స్వాతంత్ర్య వేడుకల్లో భాగంగా ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఆధ్యాత్మిక, దేశభక్తి మేళవింపులతో వివిధ కళాబృందాలు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఉత్తేజ భరితులను చేశాయి. ఎస్వీ మ్యూజిక్ కళాశాల విద్యార్థులు 'బ్రహ్మాండ నాయకునికి బ్రహ్మోత్సవం' అంటూ చేసిన బృంద నృత్యం కలియుగ దైవం శ్రీవేంకటేశ్వరునిపై ఉన్న ఆధ్యాత్మికతను ప్రతిబింబిం పజేసింది. పశ్చిమ గోదావరి జిల్లాకు చెందిన సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థులు చేసిన 'నమో నమో జననీ ఆంధ్రప్రదేశ్ నమో నమః', శ్రీచైతన్య విద్యార్థుల 'ఈ జెండా పసిబోసి చిరునవ్వు..రా', అమరావతి నుంచి వచ్చిన ఆర్ట్స్ అండ్ సాంస్కృతిక శాఖ కళాకారులు ప్రదర్శించిన 'ఏ దేశ మేగినా.. ఎందుకాలిడినా పొగడరా నీతల్లి భూమి భారతిని' నృత్యాలు ఆకట్టుకున్నాయి. తితిదే వేదిక్ వర్సిటీ, చిత్తూరు జిల్లా యోగ సమితి సంయుక్తంగా నిర్వహించిన ప్రదర్శనలు యోగ ప్రాముఖ్యతను చాటాయి. ఆర్ట్స్ అండ్ సాంస్కృతిక శాఖ, శ్రీ చైతన్య పాఠశాల, తితిదే వేదిక్ యూనివర్సిటీ, చిత్తూరు జిల్లా యోగా సమితి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు పొందగా, పశ్చిమ గోదావరిజిల్లాకు చెందిన సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాల, తిరుపతి ఎస్వీ మ్యూజిక్ కళాశాల వారికి తొలిరెండు కన్సొలేషన్ బహుమతులను జిల్లా కలెక్టర్ పీఎస్ ప్రద్యుమ్న, జేసీ గిరీషా, నగరపాలక కమిషనర్ హరికిరణ్, సబ్ కలెక్టర్ నిషాంత్ కుమార్, శిక్షణ కలెక్టర్ కీర్తి అందజేశారు. ప్రదర్శనలో తొలి ఇరవై నిమిషాల పాటు నిర్వహిచిన ద్విచక్ర వాహన విన్యాసాలు అలరించాయి. బైక్ విన్యాసాలను తిలకించిన వీక్షకులు ఆద్యంతం కరతాళ ధ్వనులతో ప్రదర్శకులను అభినందించారు.



ఐరాల పురవీధుల్లో సమత ఆంగ్లమాధ్యమ పాఠశాల విద్యార్థుల విన్యాసం



సీఎం చంద్రబాబుతో కరచాలనం చేస్తున్న అర్బన్ ఎస్పీ అభిషేక్ మహంతి



ఎస్వీయూలో జెండా ఎగురవేస్తున్న వీసీ దామోదరం

తిరంగ.. భక్తి తరంగ

జిల్లాలో వేడుకగా స్వాతంత్ర్య దినోత్సవం



జిల్లాలో మంగళవారం జెండా పండుగ వేడుకగా జరిగింది. ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, ప్రైవేటు విద్యాసంస్థలు, యూనివర్సిటీలతో పాటు, తిరుమల, తిరుపతిలో తితిదే ఆధ్వర్యంలో జాతీయజెండాలను ఆవిష్కరించారు. పాఠశాలల్లో విద్యార్థులకు పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. వేడుకల్లో భాగంగా భారీ జాతీయ జెండాలతో ప్రదర్శన జరిగింది. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు, ఆకట్టుకున్నాయి.

- న్యూస్‌టుడే బృందం



కలికిరిలోని ఆదీస్ ఇండియన్ పబ్లిక్‌స్కూల్ ఉన్నత పాఠశాల డైరెక్టర్ ఆదినారాయణరెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులు 1650 అడుగుల జాతీయ పతాకాన్ని రూపొందించి ప్రదర్శన నిర్వహించారు.



ఎస్పీడీసీఎల్ కార్యాలయంలో జెండా వందనం చేస్తున్న సీఎండీ దొర



కలికిరి సమీపంలోని సైనిక పాఠశాలలో పనిచేస్తున్న ఆర్ట్‌మాస్టర్ శ్రీరాములు సైనికులతో కూడిన త్రివర్ణపతాకం దృశ్యాన్ని ఉల్లిపొరపై చిత్రీకరించారు.



ముువ్వన్నెల సొబగులతో 'సాయిబాబా' ఆలయం



తిరుమలలో నిర్వహించిన వేడుకల్లో మాట్లాడుతున్న తిరుమల జేఈవో శ్రీనివాసరాజు



కుప్పం మండలం మల్లానూరులో మహాత్మాగాంధీ వేషధారితో ఆకట్టుకున్న విద్యార్థి. జాతీయ జెండాలు చేతపట్టి ర్యాలీగా తరలి వస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు



తిరుపతి: వేడుకలను వీక్షిస్తున్న సుందరనాయుడు



తుడాలో గాంధీజీకి నివాళులర్పిస్తున్న వీసీ హరికిరణ్



నగరి: జాతీయ జెండా ప్రదర్శనలో ఎమ్మెల్యే రోజా



జెండా వందనం చేస్తున్న జేసీ గిరీష, ఎస్పీ రాజశేఖర్‌బాబు

తిరుపతి

మంచిమాట



పురాణాలు వర్ణించిన ముప్పై మూడు కోట్ల దేవతల్లో విశ్వాసం ఉండీ, మీపై మీకుక విశ్వాసం లేకపోతే విముక్తిక లేదు.

– స్వామి వివేకానంద

నేడు తిరుమలలో ఉట్లోత్సవం

తిరుమల, న్యూస్‌టుడే: తిరుమలలో ఉట్లోత్సవం బుధవారం వైభవంగా జరగనుంది. శ్రీమలయప్పస్వామి, శ్రీకృష్ణస్వామి తిరువీధుల్లో ఊరేగుతూ శ్రీబేడి ఆంజనేయస్వామి ఆలయ సమీపంలోని పెద్దజీయంగార్ మఠానికి వేంచేయనున్నారు. ఇక్కడ ఆస్థానం జరుగుతుంది. దోసెలను ప్రసాద నివేదన చేస్తారు. బేడి ఆంజనేయస్వామి ఆలయం ఎదుట కట్టిన ఉట్లను యువకులు ఉత్సాహంగా కొట్టనున్నారు. అనంతరం మహంతు మఠం, చిన్నజీయంగార్ మఠం, మైసూరు సత్రంలో పూజలందుకుంటూ కోలాహలంగా ఉట్లను కొడుతున్న యువకులను, భక్తులను అనుగ్రహిస్తారు. చివరగా ఉత్తరమాడవీధిలోని అర్చకులు, తరిగొండ, తాళ్లపాక అన్నమాచార్యుల వంశీయులు, శ్రీవరాహస్వామివారి చెంత హారతులందుకుంటూ ఆలయ ప్రవేశం చేస్తారు. దీంతో ఉట్లోత్సవం ముగియనుంది. ఉట్లోత్సవం సందర్భంగా స్వామివారికి కల్యాణోత్సవం, డోలోత్సవం, ఆర్జిత బ్రహ్మోత్సవం, వసంతోత్సవం, సహస్రదీపాలంకరణ ఆర్జిత సేవలను తితిదే రద్దు చేసింది.



శ్రీ కోదండరామాలయంలో శ్రీకృష్ణస్వామి వారికి స్నపన తిరుమంజనం నిర్వహిస్తున్న అర్చకులు ఆనందకుమార్ దీక్షితులు

వైభవంగా గోకులాష్టమి ఆస్థానం

తిరుపతి(క్రీడలు), న్యూస్‌టుడే: గోకులాష్టమి పురస్కరించుకుని తిరుపతి శ్రీ కోదండరామాలయంలో శ్రీకృష్ణస్వామివారికి ఆస్థానం వైభవంగా నిర్వహించారు. మంగళవారం సాయంత్రం స్వామివారి స్నపన తిరుమంజనం చేశారు. ఆస్థాన మండపంలో సేవా కాలం, శాత్తుమొర నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు ఏఆర్‌ఆనందకుమార్ దీక్షితులు, డిప్యూటీ ఈవో బి.మునిలక్ష్మీ, ఇన్‌స్పెక్టర్లు శేషారెడ్డి, మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

● గోకులాష్టమిని పురస్కరించుకుని కపిలతీర్థంలోని వేణుగోపాలస్వామి మూలవర్లకు అభిషేకం నిర్వహించారు. సాయంత్రం స్వామిని సర్వాంగ సుందరంగా అలంకరించి నగర వీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. భక్తులు అడుగడుగునా స్వామివారికి కర్పూర నీరాజనాలు అందించి స్వామివారి కృపకు పాత్రులయ్యారు.

కానరాని ఎల్‌సీడీ తెరల ప్రభావం



చెన్నై బస్‌స్టాపు వద్ద



రైల్వేస్టేషన్ ముఖద్వారం వద్ద

తిరుపతి(తితిదే), న్యూస్‌టుడే: తిరుపతి నగరంలో వైభవంగా నిర్వహించిన 71వ రాష్ట్రస్థాయి స్వాతంత్ర దినోత్సవంను ప్రత్యేక్ష ప్రసారం ద్వారా వీక్షించే వీలుగా నగరంలో ఎల్‌సీడీ తెరలను ఏర్పాటు చేశారు. నగరపాలక సంస్థ కార్యాలయం ఎదుట, ఆర్టీసీ బస్టాండులోని చెన్నై బస్‌స్టాపు వద్ద, రైల్వేస్టేషన్ ప్రధాన ద్వారం వద్ద వీటిని ఏర్పాటు చేశారు. అధికారులు అనుకున్న విధంగా తెరల ప్రభావం అంతగా కనిపించలేదు. వేడుకల ప్రారంభంకంటే ముందు ప్రదర్శించిన గీతాలు, నృత్యాలను వీక్షించడానికే ప్రజలు పరిమితమయ్యారు. అంతేకాకుండా జెండా వందనం పూర్తికాగానే ఎటువారు అటు వెళ్లిపోయారు. దీంతో తెరల వద్ద జనం లేక వెలవెలబోయాయి. ప్రత్యక్షప్రసారానికి సంబంధించి ఆడియో సైతం వినిపించకపోవడంతో వీక్షకులు అసంతృప్తికి గురయ్యారు.



నగరపాలక సంస్థ కార్యాలయం ఎదుట



డీజీపీ సాంబశివరావుకు స్వాగతం పలుకుతున్న అర్బన్ ఎస్పీ



స్టేడియంలోకి అనుమతించకపోవడంతో బయట నుంచి వేడుకలను చుస్తున్న విద్యార్థులు ప్రజలు



ఈద్గా మైదానంలో వీవీఐపీల వాహనాలు

పోలీస్ సేవలు భేష్

తిరుపతి(నేరవిభాగం, రెవెన్యూ), న్యూస్‌టుడే: నగరంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన స్వాతంత్ర్య వేడుకలను అధికారులు విజయవంతం చేశారు. తారకరామ మైదానంలో నిర్వహించిన ఈ వేడుకలను విజయవంతం చేసేందుకు డీజీపీ సాంబశివరావు, ఐజీ మీనా, అనంతపురం డీఐజీ ప్రభాకరరావు, అర్బన్ ఎస్పీ అభిషేక్ మహంతి.. ఇలా అందరూ కృషిచేశారు. కొద్దిరోజులుగా నగరంలో బస చేసి వేదిక వద్ద, అడుగడుగునా భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించారు. దాదాపు 1500 మందితో భద్రతా ఏర్పాట్లును చేపట్టడంతో బాటు 25 సీసీకెమెరాలను ఏర్పాటుచేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా చూశారు. వేడుకకు విచ్చేసిన సీఎం చంద్రబాబు అర్బన్‌ఎస్పీ మహంతిని అభినందించారు. అంతకుముందు ఎస్పీ.. డీజీపీ సాంబశివ రావుకు ఘనస్వాగతం పలికారు. వేడుకలకు సంబంధించి నగరంలో ముందస్తుగానే వాహనాల మళ్లింపు చేపట్టడంతోపాటు వాహనాల పార్కింగ్ ప్రదేశాలను పక్కగా ఏర్పాటు చేయడంతో ట్రాఫిక్ సమస్యలు తగ్గాయి. బాలాజీ కాలనీ నుంచి తుమ్మల గుంట వైపు భారీ వాహనాల రాకపోకలను నియంత్రించడంతో పాటు కేవలం ప్రభుత్వ వాహనాలనే ఈ మార్గంలో అనుమతించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కాన్వాయ్‌ను మాత్రమే స్టేడియం వద్దకు అనుమతించగా మిగిలిన వాహనాలను ఈద్గా మైదానంలో పార్కింగ్ చేశారు. ఎస్వీయూ పార్కింగ్, ఎస్వీ ఆర్ట్స్ కళాశాల, క్యాంపస్ స్కూల్‌లో పార్కింగ్ ఏర్పాట్లు చేయడంతో ప్రజలు నడుచుకుంటూ స్టేడియం వద్దకు చేరుకున్నారు.

పాసులున్నా నో ఎంట్రీ..

స్వాతంత్ర్య వేడుకలకు సాధారణ ప్రజలను అనుమతించేందుకు జిల్లా కలెక్టర్ ప్రద్యుమ్న ఆన్‌లైన్‌లో పాస్‌లను జారీచేశారు. మంగళవారం ఉదయం 8.30గంటల లోపు స్టేడియంకు చేరుకున్న వారిని మాత్రమే లోనికి అనుమతిస్తామని చెప్పడంతో ప్రజలు పెద్దఎత్తున స్టేడియం వద్దకు చేరుకున్నారు. అయితే చాలామంది వద్ద పాసులు ఉన్నా పోలీసులు లోపలకు అనుమతించలేదు. కారణం.. అప్పటికే స్టేడియం నిండిపోయిందని సమాధానం చెప్పారు. కనీసం ఇచ్చిన పాసులకు సైతం స్థలం లేకపోవడంపై ప్రజలు అసహనం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అర్బన్ జిల్లాకు చెందిన ఓ అధికారి కొంత అసహనానికి గురై.. పాసులు ఉన్న వ్యక్తుల నుంచి పాసులు తీసుకుని చించివేయడం గమనార్హం. అనుమతిలేకపోతే లేదని చెప్పాల్సిన అధికారి తమకు సంబంధించిన వారు వస్తే మాత్రం స్టేడియంలోకి అనుమతించడం విశేషం. తమకు అనుకూలమైన వారిని పాసులు లేకపోయినా అనుమతించడంతో పాటు పాసులు ఉన్నవారికి లోపల స్థలం లేకుండా పోయిందని ప్రజలు అసహనానికి గురయ్యారు. దీంతో చేసేదిలేక స్టేడియం వెలుపల నుంచి కార్యక్రమాలను వీక్షించారు.

రైతు బజారులో కూరగాయల ధరలు

తిరుపతి(తాతయ్యగుంట), న్యూస్‌టుడే: తిరుపతిలోని రైతు బజారులో కూరగాయల ధర(కిలో)ల వివరాలను ఎస్టేట్ అధికారి అక్తర్ షరీఫ్ తెలిపారు. మంగళవారం నాటి ధరలు ఇలా.. టమోటా- రూ.40, వంకాయలు- రూ.26, రూ.40 బెండకాయలు- రూ.24, మిరపకాయలు- రూ.20,45, కాకరకాయలు- రూ.30, బీరకాయలు- రూ.20, కాలిఫ్లవర్- రూ.25, అల్లం- రూ.45, రూ.60, క్యారెట్- రూ.56, క్యాబేజి- రూ.15, దొండకాయలు- రూ.20, సొరకాయలు- రూ.10, ఉర్లగడ్డలు- రూ.18, తెల్లగడ్డలు- రూ.60, ఎర్రగడ్డలు- రూ.22 చామగడ్డలు- రూ.30, కందగడ్డలు- రూ.40, పందిరి చిక్కుడు- రూ.40, గోరుచిక్కుడు- రూ.20, దోస కాయలు- రూ.18, అరటికాయ(1)- రూ.9, మునక్కాయలు- రూ.40, బీట్‌రూట్- రూ.28, ముల్లంగి- రూ.15, బీన్స్- రూ.40, ఆకుకూరలు- రూ.5. బుధవారం రైతుబజారు సెలవు.



ప్రసంగిస్తున్న మహిళా వర్సిటీ వీసీ ఆచార్య వి.దుర్గాభవాని



ప్రసంగిస్తున్న పద్మావతి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ నారాయణమ్మ

సమరయోధులను స్మరించుకోవాలి

మహిళా విశ్వవిద్యాలయం(తిరుపతి), న్యూస్‌టుడే: సమరయోధుల త్యాగం వల్లే నేడు భారతదేశంలో స్వేచ్ఛగా జీవించగలుగుతున్నామని శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాల యం ఉపకులపతి ఆచార్య వి.దుర్గాభవాని పేర్కొన్నారు. 71వ స్వాతంత్ర్య వేడుకలను ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగాధిపతి ఆధ్వర్యంలో మంగళవారం వర్సిటీ క్రీడా మైదానంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వీసీ విచ్చేసి జాతీయ జెండాను ఆవిష్కరించి జెండా వందనం చేశారు. అనంతరం మాట్లాడుతూ నీతి, నిజాయతీ, సత్యం, అహింసను పాటిస్తూ గాంధీజీ దేశ స్వాతంత్ర్య సాధనకు ఎంతో కృషి చేశారన్నారు. ఆంగ్లేయుల పాలన నుంచి దేశానికి స్వాతంత్ర్యం తీసుకురావడంలో ఎందరో సమర యోధులు అశువులు బాశారని.. వారందరినీ స్మరించుకోవాలని తెలిపారు. అనంతరం వ్యాయామ విభాగం విద్యార్థినులు పలు విన్యాసాలు చేసి ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో రెక్టార్ ఉమ, రిజిస్ట్రార్ మమత, డీన్లు, వ్యాయామ విభాగాధిపతి శారాసరోజిని, తదితరులు పాల్గొన్నారు.

పద్మావతి డిగ్రీ కళాశాలలో

శ్రీ పద్మావతి మహిళా డిగ్రీ, పీజీ కళాశాలలో జరిగిన సాంతంత్ర్య వేడుకల్లో స్టూడెంట్ కౌన్సిల్ ఇన్‌ఛార్జి డాక్టర్ ఎ.స్వర్ణలత ముఖ్యఅతిథిగా పాల్గొని జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ నారాయణమ్మ మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధులను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. అనంతరం విద్యార్థినులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో అధ్యాపక సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

దేశభక్తిని చాటాలని...

తిరుపతి(తితిదే), న్యూస్‌టుడే: దేశభక్తిని గుండెల్లో నింపుకుని జాతీయ జెండాను ప్రతిఒక్కరు చేతపట్టాలనే ఉద్దేశంతో అనంతపురానికి చెందిన 20 కుటుంబాలకు చెందిన వ్యక్తులు గత అయిదేళ్లుగా తిరుపతి నగరంలో స్వాతంత్ర్య, గణతంత్ర దినోత్సవాల నేపథ్యంలో జాతీయజెండాలను విక్రయిస్తున్నారు. వీరు ఎందుకు ఇలా చేస్తున్నారో జెండాలను విక్రయిస్తున్న అనుభ్, సోనమ్ అనే దంపతుల మాటల్లో తెలుసుకుందాం. 'మాది అనంతపురంలోని రాజుకాలనీ, మేము మా ఊరిలో వాహనాల స్టీరింగ్‌లకు వైరింగ్ అల్లడం, కూలీ పనులు చేసుకుంటేంటాం. నాకు చిన్నప్పటి నుంచి జెండా పండుగా అంటే ఎంతో ఇష్టం. ఎక్కడ జరుగుతున్నా మా కాలనీలో పిల్లలను తీసుకుని వెళ్ళేవాడిని. కొంతకాలం తరువాత నాకు వివాహం అయి ముగ్గురు కుమారులు, ఓ కుమార్తె పుట్టారు. ఒకరోజు నా స్నేహితులతో కలిసి మాఊరిలో 100 జెండాలను కొనుగోలుచేసి ఉచితంగా అందజేశాను. అప్పుడు మా కుటుంబ సభ్యులు దేశభక్తి అంటే ఉచితంగా అందించడం కాదు.. ఖర్చు పెట్టడానికి కావాల్సిన నగదు సంపాదించాలని చెప్పారు. ఆ ఏడాది గణతంత్ర దినోత్సవం రోజున ఉచితంగా ఇవ్వడం ఆపేసి ఎంతోకొంత నగుదుకు అందజేయడం మొదలుపెట్టాను. కొందరు స్నేహితుల ద్వారా బెంగుళూరులో తక్కువ ధరకు జెండాలు దొరుకుతాయని తెలుసుకుని గత అయిదేళ్ల క్రితం తిరుపతికి వచ్చి వాటిని విక్రయిస్తున్నాను. అన్ని ఖర్చులు పోను రూ.2వేల ఆదాయం వచ్చింది. అప్పటి నుంచి నేటివరకు ఏటా స్వాతంత్ర్య, గణతంత్ర దినోత్సవాల సమయంలో తిరుపతికి వచ్చి జెండాలను విక్రయిస్తున్నాను. ఇప్పుడు అన్ని ఖర్చులు పోయి సుమారు రూ.3వేలకు పైగా ఆదాయం వస్తోంది. ఒకవైపు దేశభక్తి.. మరోవైపు ఆదాయం వస్తుండటంతో జీవితాంతం ఇలానే ముందుకు సాగాలని తలచాను. నన్ను చూసి కుటుంబసభ్యులు మరో 20 మంది ఇలానే ఇక్కడకు వచ్చి జెండాలను విక్రయిస్తున్నారు.



నగరంలో జాతీయ జెండాలను విక్రయిస్తున్న అనంతపురం వాసులు

తిరుపతి



జాతీయ గీతాలు ఆలపిస్తున్న రత్నం విద్యార్థినులు



ద్వారకానగర్‌లో ఉట్టి కొడుతున్న విద్యార్థులు

తిరునగరిలో..
మువ్వన్నెల రెపరెపలు

తిరుపతి (విద్య), (భవానీనగర్), న్యూస్‌టుడే: తిరుపతిలో మంగళవారం అటు గోకులాష్టమి.. ఇటు 71వ స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా నిర్వహించారు. పలు పాఠశాలలు, విద్యాసంస్థలు, విద్యార్థి, యువజన, ప్రజా సంఘాలు, స్వచ్ఛంధ సంస్థలు మువ్వెన్నెల జెండా ఆవిష్కరించి గౌరవ వందనం స్వీకరించారు. జాతీయ నేతల త్యాగాలను స్మరించుకున్నారు. పలుచోట్ల ప్రదర్శనలు నిర్వహించారు. వివిధ పోటీలలో విజేతలకు బహుమతులందజేశారు. వాడవాడలా మువ్వన్నెల పతాకం రెపరెపలాడింది.

➠ వరదరాజనగర్‌లోని ఏఈఆర్ డిగ్రీ కళాశాలలో అసెంబ్లీ మాజీ స్పీకర్ అగరాల ఈశ్వర్‌రెడ్డి జెండా ఆవిష్కరించి అలనాటి జాతీయ నేతల త్యాగాల గురించి వివరించారు.

➠ తితిదే పరిపాలనా భవనం వద్ద నిరసన శిబిరంలో కందారపు మురళీ జెండా ఆవిష్కరించారు. పెద్దమసీదు వద్ద కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి పి.మస్తాన్‌ఖాన్ జెండా ఆవిష్కరించి హిందూ ముస్లిం బాయ్‌బాయ్ అంటూ నినాదాలు చేశారు.

➠ యార్లపల్లి ధనంజయులు ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఇంద్రరాజు రేణిగుంట అక్షయక్షేత్రానికి బియ్యం బస్తాలు పంపిణీ చేశారు.

➠ కొర్లగుంట నగరపాలక పాఠశాలలో నాల్గవ తరగతి చదువుతున్న హరీష్‌కు మూడు చక్రాల సైకిల్‌ను ఎస్వీ హైస్కూల్ పూర్వ విద్యార్థులు అర్కాడ్‌రవి, గుండాల గోపీనాథ్, మురళీలు ప్రధానోపాధ్యాయుడు హరినాథ్ చేతుల మీదుగా అందజేశారు.

➠ తిరుచానూరు నవజీవన్‌లో గిరిధర్ ఛారిటబుల్ ట్రస్టు ఛైర్మన్ బలరామరాజు ఆధ్వర్యంలో వృద్ధులకు చీరలు, పంచెలు అందజేశారు. అంధ విద్యార్థులకు అన్నదానం చేశారు.

కోర్టు ప్రాంగణంలో జాతీయజెండా ఆవిష్కరణ

తిరుపతి(న్యాయవిభాగం), న్యూస్‌టుడే: తిరుపతి న్యాయస్థానం ప్రాంగణంలోని మూడో అదనపు జిల్లా సెషన్సు కోర్టు ఎదుట మూడో అదనపు జిల్లా న్యాయమూర్తి ఎస్వీ నరసింహరాజు, న్యాయవాదుల సంఘం భవనం ఎదుట న్యాయవాదుల సంఘం అధ్యక్షులు కె.సి.చెన్నకేశవ రెడ్డి మంగళవారం జాతీయ జెండా ఎగుర వేశారు. 71వ స్వాతంత్ర దినోత్సవంలో భాగంగా కోర్టు ప్రాంగణంలో జాతీయజెండా ఎగుగ వేశారు. అదనపు జిల్లాజడ్జిలు రామ్‌గోపాల్, పురుషోత్తం కుమార్, సీనియర్ సివిల్ న్యాయమూర్తులు ఏడుకొండలు, రామచంద్రుడు, జూనియర్ సివిల్ జడ్జిలు మల్లీశ్వరి, నాగ శశిధర్‌రెడ్డి, సన్యాసినాయుడు, శాయికుమారి, కె.వి.నారాయణరెడ్డి, న్యాయవాదుల సంఘం ఉపాధ్యక్షులు వాన శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి తిమ్మారెడ్డి, ఏజీపీ ముప్పారపు బాలకృష్ణమనాయుడు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, కోర్టు సిబ్బంది, సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు. అనంతరం న్యాయవాదుల సంఘం భవనం ఎదుట లైబ్రరీ కార్యదర్శి ఉదయ్‌కుమార్ ఏర్పాటు చేసిన జాతీయ నాయకుల చిత్రపటాలను న్యాయమూర్తులు తిలకించి ప్రశంసించారు.

స్ప్రింగ్‌డేల్ పబ్లిక్‌స్కూల్లో..

మంగళం సమీపంలోని స్ప్రింగ్‌డేల్ పబ్లిక్ స్కూల్లో 71వ స్వాతంత్ర్య వేడుకలు నిర్వహించారు. విద్యార్థులు దేశభక్తుల వేషధారణలతో పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. పాఠశాల అధినేత కె.ఎస్.వాసు విద్యార్థులకు గాంధీ పోరాట పటిమ, సత్యాగ్రహం, అహింసా మార్గం గురించి విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ అనూరాధగోపాల్, హెచ్ ఎమ్ ప్రమీల, ఏఓ చంద్రశేఖర్, పీఆర్వో సాంబశివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



పద్మావతిపురంలో జెండావందనం చేస్తున్న దృశ్యం



సుధాహోలో జెండావందనం చేస్తున్న రాజేంద్ర ప్రసాద్



శ్రీసరస్వతి విద్యానికేతన్‌లో జెండా ఆవిష్కరణ



ప్రదర్శనగా వెళుతున్న విశ్వం విద్యార్థులు



కిరణ్ ఇంగ్లిష్ మీడియం స్కూలు విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శన



న్యాయవాదుల సంఘ భవనం ఎదుట జాతీయ జెండా ఎగురవేస్తున్న న్యాయవాదుల సంఘం అధ్యక్షులు కె.సి.చెన్నకేశవరెడ్డి



శిల్పారామంలో జెండావందనం చేస్తున్న పరిపాలనాధికారి కృష్ణ



జెండాను ఎగురవేస్తున్న నవీన్‌కుమార్‌రెడ్డి



మూడో జిల్లా కోర్టు ఎదుట జాతీయ జెండా ఎగురవేస్తున్న మూడో అదనపు జిల్లా సెషన్సు న్యాయమూర్తి ఎస్వీ నరసింహరాజు



జెండా ఎగురవేసిన చదలవాడ విద్యాసంస్థల అధినేత సుచరిత



విజ్ఞాన సుధాలో కృష్ణాష్టమి, స్వాతంత్ర్య వేడుకల్లో విద్యార్థులు



మూడుచక్రాల సైకిల్‌ను అందిస్తున్న ఎస్వీ హైస్కూల్ పూర్వవిద్యార్థులు



నవజీవన్‌లో వృద్ధులకు పండ్లు పంపిణీ



తితిదే పరిపాలనా భవనం దీక్షా శిబిరం వద్ద జెండా ఆవిష్కరిస్తున్న కందారపు మురళి



సాందీపని స్కూల్లో గోకులాష్టమి వేడుకల్లో చిన్నారులు



శ్రీ గీతాంజలిలో జాతీయ జెండాతో విద్యార్థుల విన్యాసం



దేవాలయంలో కిక్కిరిసిన భక్తులు



ఇస్కాన్ దేవాలయం రహదారిలో భక్తజనసందోహం

హరేకృష్ణ.. హరేకృష్ణ..

పోటెత్తిన జనసంద్రం కిక్కిరిసిన కమలమందిరం
ఆకట్టుకున్న ఉట్లోత్సవం, సాంస్కృతిక కార్యక్రమాలు

తిరుపతి(తాతయ్యగుంట), న్యూస్‌టుడే: శ్రీ కృష్ణ జన్మాష్టమిని పురస్కరించుకుని తిరుపతిలోని ఇస్కాన్ మందిరంలో కృష్ణాష్టమి వేడుకలు అంగరంగ వైభవంగా కృష్ణతత్వంతో అలరారాయి. తిరుపతిలోని ఇస్కాన్ మందిరంలో మంగళవారం వేకువజాము నుంచి శ్రీకృష్ణుడు, అష్టసఖిల దర్శనార్థం బారులు తీరారు. వేకువ జామున మహామంగళ హారతి అనంతరం శ్రీ కృష్ణుడికి ప్రీతి పాత్రమైన తులసీదళాలతో అర్చనలు నిర్వహించారు. ఉదయం 8.30గంటలకు ప్రపంచంలోని వివిధ రకాల పుష్పాలు, రకరకాల ఫలాలతో ప్రత్యేక అలంకరణ చేసి శృంగార హారతి తరువాత భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. ఉదయం నుంచి రాత్రి వరకు హరినామ సంకీర్తనల నడుమ భక్తులతో ఆలయం కిటకిటలాడింది. ఉదయం మందిరంలోని గోశాలలో గో పూజలు నిర్వహించారు. ఇందులో భాగంగా ఇస్కాన్ మందిరఅధ్యక్షుడు రేవతి రమణదాస్ 108 భగవద్గీత పుస్తకాలను ఉచితముగా పంపిణీ చేశారు. సాయంత్రం మందిరం ఎదురుగా ఉన్న తితిదే మైదానంలో నిర్వహించిన ఉట్లోత్సవ కార్యక్రమం విశేషంగా ఆకట్టుకుంది. ఉట్టి కొట్టడానికి యువత ఎంతో ఉత్సాహం చూపారు. అనంతరం చాలాసేపటి తర్వాత విజయం సాధించి ఉట్టిని కైవసం చేసుకున్నారు. రాత్రి ప్రత్యేక అతిథులచే వివిధ పోటీల్లో గెలుపొందిన కళాశాలల విద్యార్థులకు బహుమతి ప్రదానోత్సవంతోబాటు, జన్మాష్టమి విశిష్టతపై ఉపన్యసించారు. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. రాత్రి 11.30 గంటలకు మైదానంలో స్వామివారికి ప్రపంచంలోని పవిత్ర జలాలతో ప్రత్యేక అభిషేకం నిర్వహించారు. దీన్ని తిలకించడానికి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వైద్య సహాయం, తాగునీరు, పారిశుద్ధ్యం, ప్రసాద వితరణను ఇస్కాన్ పీఆర్‌వో లీలాపారాయణ దాస్ ఆధ్వర్యంలో పర్యవేక్షించారు. భక్తుల రద్దీ దృష్ట్యా స్విమ్స్ కూడలి నుంచి అన్నారావు కూడలి వరకు రహదారిని మూసివేసి అత్యవసర వాహనాలను మాత్రమే అనుమతించారు.



చిన్ని కిట్టయ్య



దేవాలయంలో కొలువైన రాధాకృష్ణులు



ఉట్టి అందుకోవడానికి ప్రయత్నిస్తున్న యువత



ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శన

భక్తివేదాంత స్వామి ఆవిర్భావ దినోత్సవం

ఇస్కాన్ సంస్థాపకులు, యుగధర్మమైన హరేకృష్ణ మహామంత్రాన్ని, ఉపదేశాలను, శ్రీకృష్ణుని దివ్యలీలలను ప్రపంచ వ్యాప్తంగా ప్రచారం చేసిన భక్తి వేదాంతస్వామి ప్రభుపాదుల 121వ ఆవిర్భావ శ్రీవ్యాసపూజను బుధవారం నిర్వహించనున్నారు. ఉదయం 11.30గంటలకు ప్రభుపాద లీలామృత ప్రవచనం, 12.30గంటలకు ప్రత్యేక అభిషేకం, మధ్యాహ్నం ఒంటిగంటకు పుష్పాంజలి, రాత్రి ఏడుగంటలకు ప్రత్యేక భజనలు, రాత్రి 7.30గంటలకు ప్రదర్శించిన ఆధ్యాత్మిక నృత్య నాటిక ప్రదర్శనలు అలరించాయి.

వైభవంగా గోకులాష్టమి వేడుకలు

తిరుమల, న్యూస్‌టుడే: తిరుమల గోగర్భం ఉద్యానవనంలో గోకులాష్టమి, ఉట్లోత్సవాన్ని తితిదే ఉద్యాన విభాగం మంగళవారం కన్నులపండువగా నిర్వహించింది. పుణ్యాహవచనం అనంతరం ఉద్యానవనంలో వెలసిన కాళీయమర్ధనునికి అర్చకులు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. గోక్షీరం, పెరుగు, తేనె, పరిమళం, చందనం ఇత్యాది ద్రవ్యాలతో అభిషేకాదులు చేశారు. అనంతరం గోవర్ధనునికి తలపాగా, ఉత్తరీయం, ధోవతిలను ధరింపచేసి పూలమాలలతో శోభాయమానంగా అలంకరించారు. తర్వాత ఉట్లోత్సవంలో యువకులు ఉత్సాహంగా పాల్గొని ఉట్టిని పగులగొట్టారు. వేడుకలను తిలకించడానికి భక్తులు అధిక సంఖ్యలో వచ్చారు. భక్తులకు ప్రసాద వితరణ చేశారు. ఉత్సవంలో తితిదే ఉద్యానవన శాఖ ఉప సంచాలకులు శ్రీనివాస్ పాల్గొన్నారు.



గోవర్ధనునికి క్షీరాభిషేకం చేస్తున్న తితిదే ఉద్యానశాఖ ఉప సంచాలకుడు శ్రీనివాస్

జన్మభూమికి ప్రణామం

(మొదటి పేజీ తరువాయి) రూ.6 కోట్లు మంజూరు చేస్తున్నా.

మేధావుల పుట్టినిల్లు

చిత్తూరు జిల్లా ఉద్యమాలకు నాంది. ఇక్కడి పాలేగాళ్లు 19వ శతాబ్దంలోనే బ్రిటిషు పాలనకు వ్యతిరేకంగా పోరాడి ప్రాణాలు అర్పించారు. ఎదురుకొండ పాలెగాడు ముద్దు రామప్పనాయుడు తుదిశ్వాస దాకా పోరాడి బ్రిటిష్ వాళ్లను గడగడలాడించాడు. ఆయణ్ని ఆణచివేసేందుకు ఆంగ్లేయులు మైసూరు నుంచి సైన్యాన్ని రప్పించారు. 'మా తెలుగుతల్లికి మల్లెపూదండ' గీతాన్ని రచించిన శంకరంబాడి సుందరాచారి మన తిరుచానూరు వాసి. 1919లోనే మదనపల్లి వచ్చిన రవీంద్రనాథ్ ఠాగూర్ తాను రాసిన జాతీయగీతాన్ని బీటీ కాలేజ్‌లో ఆంగ్లంలోకి అనువదించి అదే కళాశాలకు బహూకరించారు. ఇలా ఎందరో మహానుభావులు స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొన్నారు. పోరాటయోధులు, మేధావులకు పుట్టినిల్లు చిత్తూరు జిల్లా.

కొండకోనల్లో దేవదేవులు

హిందువులందరూ దర్శించుకోవాలనుకునే పవిత్ర పుణ్యక్షేత్రం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఇక్కడే కొలువై ఉన్నాడు. సత్యప్రమాణాలకు వేదిక కాణిపాకం వినాయకుడు. ఎవరైనా తప్పు చెబుతున్నారంటే ఇక్కడికి వచ్చి ప్రమాణం చేయాలని అడుగుతారు. అంతటి శక్తిమంతమైన దేవుడు వినాయకుడు. శ్రీకాళహస్తిలో వాయులింగేశ్వరుడు కొలువై ఉన్నాడు. జిల్లా పరిధిలో అనేక ఆలయాలు ఉన్నాయి. గుడులతో ఆధ్యాత్మిక కేంద్రంగా విరాజిల్లుతుంటే.. పర్యాటకులను ఆకర్షించే చల్లని హార్స్‌లీ హిల్స్, తలకోన, కైలాసకోన ఇక్కడే ఉన్నాయి. ఇక్కడి ప్రకృతి రమణీయత ఎంతో సుందరంగా ఉంటుంది. చంద్రగిరి కోట మనకు గర్వకారణం.

పట్టణాల్లో 40 వేల ఇళ్లు

తిరుపతిలో 12 వేల ఇళ్లు కావాలన్నారు. వీటిని మంజూరు చేస్తున్నా. నగరంలో ప్రతి కుటుంబానికి ఇల్లు కట్టిస్తాం. జిల్లాలోని అన్ని మున్సిపాలిటీల్లో కలిపి 40వేల ఇళ్లు మంజూరు చేస్తే నిరుపేదలకు గూడు కట్టిచ్చినట్లు అవుతుంది. ప్రస్తుతం మంజూరు చేసిన ఇళ్లతో పాటు పాతవి కలిపి 50,806 గృహాలను నిర్మించి లబ్ధిదారులకు అందజేస్తాం.

త్వరలోనే ప్రాజెక్టులకు జలకళ

జిల్లాలో నీటి ఎద్దడిని ఒక సవాల్‌గా తీసుకున్నా. హంద్రీనీవాను సెప్టెంబరు నాటికి పూర్తి చేసి పశ్చిమ ప్రాంతాలకు నీరందిస్తాం. ఈ ఏడాదే కుప్పానికి నీటిని తీసుకొస్తాం. పలమనేరు, మదనపల్లి, పుంగనూరు, వాయల్పాడు అక్కడి నుంచి పూతలపట్టు, చిత్తూరుకు నీటికి తీసుకొచ్చి నీటి సమస్యను పరిష్కరిస్తా. గాలేరు-నగరి ప్రస్తుతం కడప వరకూ వచ్చింది. 2018-19లో పూర్తి చేసి బాలాజీ రిజర్వాయర్‌కు ఆ తర్వాత అరణియార్ వరకూ నీరిచ్చే బాధ్యత నాది. సోమశిల-స్వర్ణముఖి అనుసంధానం చేస్తే జిల్లాకు సమస్య ఉండదు. వర్షపు నీటిని భూగర్భ జలాలుగా మార్చుకోవాల్సి ఉంది.

పరిశ్రమలకు ప్రాధాన్యం

జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు ఎక్కువ ప్రాధాన్యమిస్తున్నాం. రహదారులను పరిశ్రమలతో అనుసంధానం చేసేలా చేపడుతున్నాం. రైల్వే, విమానాశ్రయం కూడా అందుబాటులో ఉంది. శ్రీసిటీ జిల్లాకు తలమానికంగా మారింది. దిల్లీ, గుర్గావ్ తర్వాత హార్డ్‌వేర్ పరిశ్రమలు అత్యధికంగా రేణిగుంట ప్రాంతంలో వస్తున్నాయి. నాయుడుపేట నుంచి చిత్తూరుకు ఆరు వరుసల రహదారిని త్వరలోనే నిర్మిస్తాం. తడ నుంచి శ్రీకాళహస్తికి, పుత్తూరు నుంచి సత్యవేడుకు నాలుగు వరుసల రహదారిగా మారుస్తాం. మదనపల్లె- తిరుపతి, కుప్పం-వి.కోట కృష్ణగిరి వరకూ మార్గాలను విస్తరిస్తాం.

చెరువుల కళకళ

తిరుపతిలో 150 వరకూ చెరువులు ఉండేవి. ఇన్ని చెరువులున్న నగరం మరోటి లేదు. దీన్ని ఒకప్పుడు లేక్‌సిటీగా పిలిచేవారు. కల్యాణి డ్యాం, మల్లెమడుగు, బాలాజీ రిజర్వాయర్లతో పాటు చెరువులను బాగు చేసుకుంటే మళ్లీ జలకళ వస్తుంది. జిల్లాలో అపారమైన ఎర్రచందనం ఉంది. స్మగ్లర్ల ఆటలు సాగనివ్వను. నిర్దాక్షిణ్యంగా అణచివేస్తాం.

ఇక్కడే పుట్టి.. పెరిగాను

తిరుపతి పుట్టిన స్థలం. మీ అందరి ముందే పెరిగాను. నేను ఇక్కడే శాసనసభాపక్ష నేతగా ఎన్నికయ్యాను. ఎస్వీయూలో చదివాను. విశ్వవిద్యాలయంలో చెట్లు, వాతావరణం చూస్తుంటే మళ్లీ ఇక్కడ చదువుకోవాలన్న ఆలోచన వస్తుంది. విద్యా నాణ్యతలోనూ ఎస్వీయూ బ్రహ్మాండంగా ముందుకు పోతోంది. పద్మావతి విశ్వవిద్యాలయం కూడా పోటీ పడుతోంది. ఇస్కా జరిగినప్పుడు ఒక్క ఎస్వీయూ మాత్రమే కాకుండా.. తిరుపతి పరిసరాలు బాగుచేయాలని ఆదేశించా. అలిపిరి దగ్గర నాపై దాడి చేసినప్పుడు స్వామి కాపాడాడు. ప్రజలకు సేవ చేసే భాగ్యాన్నిచ్చాడు. జిల్లా నాకు జన్మనిస్తే వేంకటేశ్వర స్వామి పునర్జన్మ ఇచ్చారు. ఇక్కడి ఓ పల్లెటూళ్లో పుట్టిన వ్యక్తిని ఇక్కడే చదువుకొని ఎమ్మెల్యే అయ్యి. . సీఎం వరకూ వచ్చానంటే అది ప్రజాస్వామ్యంలోనే సాధ్యమైంది.

మట్టి వినాయకుడిని పెట్టండి....

వినాయకచవితి వస్తోంది. ప్లాస్టర్ ఆఫ్‌పారిస్ కాకుండా మట్టి విగ్రహాలను ప్రతిష్ఠించుకోవాలి. మట్టి ప్రతిమలు ఎంత వినియోగిస్తే అంత పవిత్రత పెరిగి శక్తి వస్తుంది. వినాయకుడి ఆశీస్సులు ఉంటాయి. నాడు విశాఖలో దీపావళి సందర్భంగా టపాసులు కాల్చవద్దని పిలుపునిస్తే అందరూ సహకరించారు. చవితి వేడుకల్లో ప్లాస్టిక్ వాడకుండా నిషేధిద్దాం.

యంత్రాంగంలో విజయోత్సాహం

(మొదటి పేజీ తరువాయి) వచ్చారు. విజయవంతంగా ముగియడంపై కలెక్టర్ స్పందిస్తూ.. ఈ వేడుకలను వేలాది మంది సామాజిక మాధ్యమాల ద్వారా తిలకించారని, తమ శ్రమకు ఫలితం దక్కిందని వ్యాఖ్యానించారు. జిల్లా సంయుక్త కలెక్టర్ గిరీషా, తిరుపతి కార్పొరేషన్ కమిషనర్ హరికిరణ్, తిరుపతి సబ్‌కలెక్టర్ నిశాంత్‌కుమార్, శిక్షణ కలెక్టర్ కీర్తితోపాటు జేసీ-2 చంద్రమౌళి నిత్యం మైదానంలోనే పనులను పర్యవేక్షించారు. వారూ తాము చేపట్టిన బాధ్యతలపై హర్షం ప్రకటించారు. అర్బన్ ఎస్పీ అభిషేక్ మహంతి బయటి నుంచి ప్రత్యేకంగా పోలీసుల బలగాలను రప్పించకుండానే జిల్లాలోని సిబ్బందితోనే ఇంతటి బృహత్ కార్యాన్ని గట్టెంకించడంపై సంతోషంగా ఉన్నారు. భద్రత విషయంలో ఎక్కడా పొరపాటు లేకుండా వ్యవహరించారు. పోలీసు శాఖపై ఎలాంటి ఫిర్యాదులు రాలేదు. ఇక్కడి ఏర్పాట్లను పర్యవేక్షించేందుకు అమరావతి నుంచి వచ్చిన రాష్ట్ర అధికారులు సంతృప్తి వ్యక్తం చేశారు. గతంలో కంటే తిరుపతిలోనే మిన్నగా జరిగినట్లు కితాబిచ్చారు.



ముక్కంటి ఆలయంలో సినీనటుడు, రచయిత తనికెళ్ల భరణి, అధికారులు

ముక్కంటి సేవలో తనికెళ్ల భరణి

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: సినీనటుడు, రచయిత తనికెళ్ల భరణి మంగళవారం ముక్కంటి దర్శనార్థం వచ్చారు. ఈయనకు ఆలయ అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. ఆలయంలో స్వామి, అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేయించారు. దర్శనానంతరం ఆయనకు ఆలయం తరపున తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు ప్రమీలమ్మ, కాసరం రమేష్, ఏఈవో మోహన్, పీఆర్‌వో హరియాదవ్ పాల్గొన్నారు.

నేడు అమర వీరుల స్థూపం ఆవిష్కరణ

మునగలపాళెం (ఏర్పేడు), న్యూస్‌టుడే: ఇసుక అక్రమ రవాణాకు వ్యతిరేకంగా న్యాయ పోరాటం చేస్తూ ఘోర రోడ్డు ప్రమాదంలో మునగలపాళెంకు చెందిన 12 మంది అన్నదాతలు మృతి చెందడంతో పాటు మరో 15 మంది శాశ్వత వికలాంగులుగా మారారు. ఈ విషాద ఘటన చరిత్రలో మిగలడంతో ఏళ్లతరబడి పోరాటం చేస్తూ అమరులైన అన్నదాతల ఆత్మకు శాంతిచేకూరే విధంగా నివాళ్లు అర్పించేందుకు గ్రామంలోని యువకులు శ్రీకారం చుట్టారు. గ్రామ ముఖద్వారంలో స్వర్ణముఖినది ఒడ్డున అర ఎకరం పొలంలో నాపరాయితో 20 అడుగులు ఎత్తువరకు స్థూపాన్ని ఏర్పాటు చేసి పైభాగంలో అరక చేతపట్టిన అన్నదాత విగ్రహాన్ని ప్రతిష్ఠించడంతో పాటు శ్రద్ధాంజలి ఘటించే విధంగా శాంతి దీపం వెలిగేలా తయారు చేశారు. స్థూపం పనులు పూర్తికావడంతో బుధవారం స్థానిక నేతలు, రైతు నాయకులు చేతులు మీదుగా ఆవిష్కరించనున్నారు. అదే రీతిలో అమరులైన అన్నదాతలకు ఘనంగా నివాళి అర్పించే దిశగా సంతాపసభను ఏర్పాటు చేయనున్నట్లు గ్రామపెద్దలు తెలిపారు.



మునగలపాళెంలో పూర్తయిన అమరవీరుల స్థూపం

గుడ్డుకు.. రంగుపడింది

పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకులకు వ్యయభారం తగ్గించే విధంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగా తక్కువ ధరకే మధ్యాహ్న భోజనానికి కోడిగుడ్లను నేరుగా ఏజెన్సీల ద్వారా సరఫరా చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు ఆగస్టు ఒకటోతేదీ నుంచి అమలు చేసింది. జిల్లాలోని 4,795 ప్రభుత్వ పాఠశాలల్లో 3.20లక్షల మంది విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా రంగులు వేసిన కోడిగుడ్లను సరఫరా చేస్తున్నారు. పథకానికి ఏటా దాదాపు రూ.45కోట్ల వ్యయం కానుంది. ఇప్పుడు వారానికి మూడు గుడ్లు ఇవ్వాల్సి ఉండగా ధరలు అధికంగా ఉన్నాయని నిర్వాహకులు సక్రమంగా అమలు చేయడంలేదు. దీంతో విద్యార్థులకు రెండేసి గుడ్లను అందజేశారు. కాగా మార్కెట్ ధరకన్నా తక్కువ ధరకే ఏజెన్సీలు ద్వారా సరఫరా చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు చిత్తూరు, నెల్లూరు, ప్రకాశం జిల్లాలను కలిపి ఒక ఏజెన్సీకి అప్పగించింది. ప్రస్తుతం మార్కెట్‌లో గుడ్డు ధర రూ. 3.65లుగా ఉంది. ప్రభుత్వ నిర్ణయంతో రూ.2.35లకే పాఠశాలలకు నేరుగా వారు సరఫరా చేస్తున్నారు. మధ్యాహ్న భోజన పథకం అమలయ్యే ప్రభుత్వ పాఠశాలలన్నింటిలో ఈ నెల రెండోవారం నుంచి ముద్ర వేసిన రంగుల కోడిగుడ్లు కన్పిస్తున్నాయి.

నిబంధనలు ఇలా..

ప్రతివారం కోడిగుడ్డు నిర్ణీత తేదీల్లో పాఠశాలలకు ఏజెన్సీ సరఫరా చేయాలి. వాటిపై ఎండీఎం-ఏపీ ముద్ర ఉంటుంది. సరఫరా చేసిన గుడ్లకు రసీదుపై సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, మండల విద్యాశాఖాధికారి సంతకం చేయాలి. పాఠశాలకు సరఫరా అయిన గుడ్లను పరిశీలించి ఏయే తేదీల్లో అందాయో నిల్వ పుస్తకం (స్టాక్ రిజిస్టర్)లో నమోదు చేయాలి. ఒక వారంలో మూడు పని దినాలు ఉంటే ఆ రోజుల్లో గుడ్లను ఉడికించి విద్యార్థులకు అందజేయాలి. వంట ఖర్చుల కింద ఇప్పుడు చెల్లిస్తున్న వాటిలో ఇకపై కోడిగుడ్డు ధర మినహాయింపు ఉంటుంది.



చిత్తూరులో కోడిగుడ్డు నాణ్యత పరిశీలిస్తున్న ఆర్జేడీ ప్రతాప్‌రెడ్డి (పాత చిత్రం)

తల్లి మందలించిందని.. బాలుడి అదృశ్యం

చిత్తూరు (నేరవార్తలు), న్యూస్‌టుడే : తల్లి మందలించిందని చంద్రశేఖర్(12) అనే బాలుడు మంగళవారం అదృశ్యమైనట్లు చిత్తూరు రెండో పట్టణ ఎస్సై ఉమామహేశ్వర్ తెలిపారు. సంతపేటలోని ఎల్లమ్మ వీధికి చెందిన శ్రీనివాసులు కుమారుడు చంద్రశేఖర్. పాఠశాలకు వెళుతున్న అతను ద్విచక్రవాహనాన్ని నడపాలనడంతో తల్లి మందలించిందని తెలిపారు. చిన్న వయస్సులోనే ద్విచక్రవాహనం నడపకూడదని, ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని హెచ్చరించిందన్నారు. దీంతో తల్లిపై అలిగి ఇల్లు వదిలి వెళ్లిపోయాడని చెప్పారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. బాలుడి ఆచూకీ తెలిసిన వారు పోలీసు స్టేషన్‌కు సమాచారం అందించాలని కోరారు.



పట్టుబడిన నిందితులు



స్వాధీనం చేసుకున్న ఆభరణాలు, నగదు

తిరుమలలో దొంగల ముఠా అరెస్టు

బంగారం, నగదు స్వాధీనం

తిరుమల, న్యూస్‌టుడే: తిరుమలలో ఆరుగురు సభ్యుల దొంగల ముఠాను స్థానిక కేంద్ర నేర పరిశోధన పోలీసులు మంగళవారం అరెస్టు చేశారు. సీఐ తులసీరాం కథనం మేరకు బాటగంగమ్మ ఆలయానికి వెళ్లే మార్గంలో గుర్తు తెలియని వ్యక్తులు ఉన్నారనే సమాచారంతో దాడి చేసినట్లు వివరించారు. వీరిలో బెంగళూరుకు చెందిన అన్వర్, మారెప్ప, అనంతపురం జిల్లా ధర్మవరానికి చెందిన సాయిచరణ్, రాణి, మహేంద్ర దివ్య, కడప జిల్లా రాజంపేట వాసి షేక్ మహమ్మద్ అలీలను గుర్తించి అదుపులోకి తీసుకున్నట్లు వివరించారు. నిందితుల నుంచి 63 గ్రాముల బంగారం, రూ.10 వేల నగదును స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. ముద్దాయిలు చెడు అలవాట్లతో చోరీలకు పాల్పడుతున్నట్లు, ఈ మేరకు తిరుమలలో పలు చోరీలు చేసి బంగారం, నగదు కాజేసినట్లు వివరించారు. నిందితులపై కేసులు నమోదు దర్యాప్తు చేస్తున్నామని, రిమాండ్‌కు కూడా పంపామని తెలిపారు.

అతిథి తరలిరాగా....



గౌరవ వందనాన్ని స్వీకరిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు..

కదన నారీ



కవాతులో మహిళలు..

చిరు భారతం



స్కౌట్ బ్యాండ్‌లో విద్యార్థులు

స్వాతంత్ర్య జ్ఞాపకం



తారకరామ మైదానంలో యువత ఉత్సాహం

భళా.. కళ



వేదిక్ వర్సిటీ విద్యార్థుల యోగా ప్రదర్శన

సాములో మేము



శ్రీ చైతన్య పాఠశాల (తిరుపతి) విద్యార్థుల ప్రదర్శన

విరబూసిన సంస్కృతి



విద్యార్థినుల దక్షిణాది నృత్య ప్రదర్శన

కీర్తి కిరీటం



సెల్‌ఫోన్‌లో ఫొటోలు చూస్తున్న సబ్ కలెక్టర్ నిషాంత్ కుమార్, ట్రైనీ కలెక్టర్ కీర్తి, పక్కన జేసీ గిరీషా



పతాక స్ఫూర్తి

సువర్ణ ప్రగతి త్రివర్ణ తిరుపతి..!

అబ్బురపడేలా స్వాతంత్ర్య దినోత్సవం

వరుణుడు కరుణించగా.. అతిథులు తరలిరాగా.. కమ్ముకున్న నీలి మేఘాల మధ్య..ఆధ్యాత్మికత ఉట్టిపడే తిరునగరిలో.. త్రివర్ణ పతాకం రెపరెపలాడింది..సప్తగిరుల సాక్షిగా.. సువర్ణ ప్రగతి వెల్లివిరిసింది.. ప్రకృతి అందాల నడుమ.. వేంకన్న నామాలు చూస్తుండగా.. స్వాతంత్ర్య వేడుక కనువిందు చేసింది.. భారతీయ హృది ఉప్పొంగింది.. వెరసి.. తిరుపతిలో రాష్ట్రస్థాయి స్వాతంత్ర్య వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి.. మంగళవారం ఉదయం సరిగ్గా తొమ్మిది గంటలకు సీఎం చంద్రబాబునాయుడు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు..సాయుధ దళాలతో పాటు.. వివిధ ప్లాటూన్ల నుంచి ఆయన గౌరవ వందనం స్వీకరించారు. .శకటాలను ఈసారి కొత్తగా తీర్చిదిద్దారు..అటవీశాఖ శకటానికి మొదటి బహుమతి లభించింది..పోలీసు అధికారులు ముఖ్యమంత్రి చేతుల మీదుగా మెడల్స్ అందుకున్నారు. తర్వాత వారందరితో ఫొటోలు దిగారు. ఈనాడు,తిరుపతి



కళ్లల్లో స్వేచ్ఛా కాంతి

ఐకమత్యమే మహా బలం

ఆకట్టుకున్న బైక్ రైడర్స్ విన్యాసం..



అధినాయక వందనం: జాతీయ పతాకానికి శాల్యూట్ చేస్తున్న సీఎం



సాహసమే ఊపిరిగా...



శ్రీనివాసుని కొలిచి...

బాహు విన్యాసం



బాహుబలి వేషధారణలో ద్విచక్రవాహన రైడర్



ఉరిమే ఉత్సాహం



ఒంటిని విల్లులా మలచి

త్రివర్ణం... యువతరంగం



జెండా రంగుల టీషర్టుల్లో విద్యార్థినులు

తిరుమల మిలమిల



ఆకట్టుకున్న తితిదే శకటం

శిఖరమంత భక్తి



పర్వతారోహణ చేసిన సాంఘిక సంక్షేమ శాఖ విద్యార్థుల ప్రతిభను చాటి చెబుతున్న శకటం

ప్రకృతి.. స్వర్ణాంధ్ర ఆకృతి



వినూత్నంగా పర్యాటక శాఖ శకటం

అదిరే.. అభినయం



తితిదే సాంస్కృతిక కళాశాల విద్యార్థినుల నృత్య ప్రదర్శన

పద్మావతి పరిణయమాడగ..



పశ్చిమ గోదావరి ఏపీ రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థినుల నృత్య ప్రదర్శన

'పేరు పోయి.. పొట్టిదై'

ఇదేం కండువా..



ఇది వరకు ఇచ్చిన 'ఓం నమఃశివాయ' అని రాసిన కండువాలు

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుని దర్శనార్థం వచ్చే వీఐపీలకు ఆలయం తరపున కండువాలు (ఉత్తరీయం) ఇవ్వడం సంప్రదాయంగా వస్తోంది. గతంలో ప్రత్యేక రాహు, కేతు పూజలు, రుద్రాభిషేకాలు చేయించుకున్న భక్తులకు వీటిని ఇస్తూ వచ్చారు. ఇటీవల కాలంలో నిలుపుదల చేశారు. ఆశీర్వచనం చేసుకున్న భక్తులకు ఆలయం తరపున ఇచ్చే కండువాలపై 'ఓం నమఃశివాయ'.. శ్రీకాళహస్తీశ్వరాయనమః అని రాసి ఉండేటివి. అందులోనూ 180 సెంటీమీటర్ల పొడవు కల్గినవి ఇస్తూ వచ్చారు. ఆలయం తరపున ఇచ్చిన వీటిని ఎంతో భక్తిపూర్వకంగా ఇళ్లకు తీసుకెళ్లేవారు. ప్రస్తుతం ఎలాంటి పేర్లు లేకుండా, అందులోనూ సైజ్ 140 సెంటీమీటర్లకు తగ్గించి ఇవ్వడంతో భక్తులు ఆవేదనకు గురవుతున్నారు. సాధారణ కండువాలు ఎక్కడైనా లభిస్తాయి. ఓంనమఃశివాయ అని పేరుండే కండువాలు కేవలం ఆలయంలో మాత్రమే అందుబాటులో ఉంటాయి. ఇకనైనా ఆలయ అధికారులు దీనిపై దృష్టి సారించి భక్తుల ఇబ్బందులను తొలగించేందుకు చర్యలు చేపట్టాల్సి ఉందని పలువురు వ్యాఖ్యానించారు.



పేర్లు లేకుండా సైజు తగ్గించి ఇస్తున్న కండువాలు

వరసిద్ధుని చెంత.. భక్తజన పుంత

కాణిపాకం, న్యూస్‌టుడే: స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి ఆలయంలో మంగళవారం భక్తజన సంద్రంగా మారింది. వరుస సెలవులు ముగుస్తున్న నేపథ్యం, ఆడికృత్తిక సందర్భంగా ఆలయంలో ఒక్కసారిగా భక్తుల రద్దీ పెరిగింది. ఇందులో భాగంగా ఉదయం నుంచే స్వామివారి దర్శనార్థం భక్తులు క్యూలైన్లలో వేచి ఉన్నారు. ఈ క్రమంలో ఆలయంలో రూ.100, రూ.51, రూ.10, ఉచిత దర్శన క్యూలైన్లు భక్తులతో కిక్కిరిసిశాయి. భక్తుల వరుసలు ఆలయం వెలుపలి వరకు కొనసాగాయి. రద్దీని క్రమబద్ధీకరించడానికి మహా లఘు దర్శనం కొనసాగించారు. భక్తులకు కావాల్సిన వసతులను ఆలయ ఈవో పెనుమాక పూర్ణచంద్రరావు పర్యవేక్షించారు.



స్వామివారి దర్శనార్థం క్యూలైన్లలో వేచి ఉన్న భక్తజనం



ఆలయంలో స్వర్ణకలశాలకు పూజలు నిర్వహిస్తున్న అర్చకులు

ఆగమోక్తంగా మహాసంప్రోక్షణకు శ్రీకారం

కాణిపాకం, న్యూస్‌టుడే: స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి ఆలయంలో మంగళవారం సాయంత్రం ఆగమోక్తంగా మహా సంప్రోక్షణ, స్వర్ణ కలశ స్థాపనకు శ్రీకారం చుట్టారు. వరసిద్ధుని ఆలయంలోని తూర్పు, పశ్చిమ, విమాన, వీరాంజనేయస్వామి ఆలయాలకు సంబంధించిన గోపురాలపై స్వర్ణ కలశస్థాపన చేస్తున్నారు. నెల్లూరుకు చెందిన వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ప్రశాంతి సొంత నిధులతో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. సాయంత్రం 5 గంటలకు పూజలు ప్రారంభించారు. ఇందులో భాగంగా ఆలయ కల్యాణోత్సవ వేదిక వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక మంటపంలో గణపతిపూజ, పుణ్యాహవచనం, అనుజ్ఞ, మహా సంకల్పం, అంకురార్పణ తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ముందుగా బంగారు కలశాలను ఊరేగింపుగా తీసుకొచ్చి మండపానికి చేర్చారు. రెండు రోజుల పాటు ఉదయం, సాయంత్రం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. 17వ తేదీ ఉదయం వరసిద్ధుని ఆలయానికి మహా సంప్రోక్షణ చేపట్టనున్నారు. కార్యక్రమంలో ఆలయ ఈవో పెనుమాక పూర్ణచంద్రరావు, ఏసీ హెచ్‌జీ వెంకటేష్, ఏఈవోలు కేశవరావు, రవీంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

స్కంధునికి విశేష అలంకరణ

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: ఆడికృత్తిక వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం ముక్కంటి ఆలయంలో కొలువుదీరిన శ్రీవల్లీ, దేవసేన సమేతుడైన సుబ్రహ్మణ్యస్వామికి విశేష అలంకరణ నిర్వహించారు. ఆలయ ఆవరణలోని రంగుల గోపురంలో కొలువుదీరిన కుమారస్వామి దక్షిణ ముఖంగా, చేతిలో రుద్రాక్ష మాలను ధరించి ఉంటాడు. దక్షిణ ముఖంగా ఉండటం వల్ల గురుతత్వమూర్తిగా ఎంతో ప్రాభావాన్ని సంతరించుకున్నారు. ఆడికృత్తిక సందర్భంగా ఉదయం విశేష అభిషేకాలు, ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం వెండి ఉడుపులతో ప్రత్యేక అలంకరణలు చేపట్టారు. అధిక సంఖ్యలో భక్తులు దీపాలు వెలిగించి మొక్కులు తీర్చుకున్నారు.



వెండి ఉడుపులతో కుమారస్వామికి విశేష అలంకరణ

పారిశుద్ధ్యం నిర్వహణ లోపంపై అసంతృప్తి

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: వైద్యసేవలు కోసం రోగులు ఆస్పత్రికి వస్తారని.. అక్కడ పరిసరాలు అధ్వానంగా ఉండటం, పారిశుద్ధ్యం సరిగా లేకపోవడం ఏంటని.. రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ సునీతాశర్మ అసంతృప్తి వ్యక్తం చేశారు. రాష్ట్ర వైద్యవిధాన పరిషత్ కమిషనర్ దుర్గాప్రసాద్‌తో కలసి మంగళవారం శ్రీకాళహస్తి ప్రభుత్వాసుపత్రిని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రధానంగా కాన్పుల వార్డులో పరిస్థితి బాగోలేదని, పారిశుద్ధ్యం సరిగా లేకుంటే కొత్త సమస్యలు తలెత్తుతాయని, తద్వారా తల్లీ, బిడ్డల ఆరోగ్య పరిస్థితి సంకటమయ్యే అవకాశముందన్నారు. ఎందుకు ఇంత అశ్రద్ధగా ఉన్నారంటూ అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఎన్టీఆర్ వైద్యసేవ కిట్లు పంపిణీ చేస్తోందని, దీనిపై ఎందుకు ప్రచారం కల్పించడం లేదంటూ ప్రశ్నించారు. సంక్షేమ పథకాలు తెలిస్తేనే కదా.. వాటి ప్రయోజనాలను ప్రజలకు తెలుస్తాయంటూ అసంతృప్తిని వ్యక్త పరిచారు. ప్రధానంగా ప్రభుత్వం అమల్లోకి తీసుకువచ్చిన ఎన్టీఆర్ వైద్య సేవ, ఆరోగ్యశ్రీ, తల్లీ బిడ్డా ఎక్స్‌ప్రెస్, ఫార్మసీ తదితర అంశాలపై ఎంత మేరకు నమోదు అవుతున్నాయి.. ఎంత మంది లబ్ధి పొందుతున్నారన్న వివరాలను ఆరా తీశారు. దీనిపై మరింత ప్రచారం కల్పించాలని, ఎక్కువ మంది లబ్ధిపొందే విధంగా చర్యలు చేపట్టాలంటూ సూచనలు చేశారు. తల్లీ, బిడ్డ మరణాలను తగ్గించి వైద్యసేవలను మరింత విస్తృతం చేయాలని సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో డీసీహెచ్ఎస్ సరళమ్మ, నాణ్యత, ప్రమాణాల అధికారి నిరంజన్‌రెడ్డి, ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్ బాలసుబ్రహ్మణ్యం, పలువురు వైద్యులు పాల్గొన్నారు.



వార్డులో మహిళతో మాట్లాడుతున్న దుర్గాప్రసాద్ తదితరులు

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: వ్యాపారాభివృద్ధికి శ్రీ మహా విష్ణువును ఎలా పూజించాలి?, ఇంట్లో దైవశక్తి పెరిగి శుభాలు జరగడానికి పాటించాల్సిన నియమాలు?, 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: ఈనాడు సినిమా: బృందావనం (రాజేంద్రప్రసాద్, రమ్యకృష్ణ).

మధ్యాహ్నం

12-00: అభి'రుచి': మసాలా వంటలు 'చికెన్ పన్నీర్ కర్రీ', 'ప్రాన్స్–65', కారం కారంగా 'పెప్పర్‌ఫిష్', చెఫ్స్ స్పెషల్ 'రాజస్థానిమటన్‌కర్రీ' తయారు చేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు, 01-00: స్టార్ మహిళ (మెగా గేమ్ షో), 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి–2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: వసంతం (డైలీ సీరియల్), 04-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ (రిపీట్), 05-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ జల్సాటైం (రిపీట్), 06-00: శ్రీ భాగవతం (భక్తి రసాత్మక దృశ్య కావ్యం) (డైలీ సీరియల్), 06-30: ఒకరికి ఒకరు (డైలీ సీరియల్).

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతి చినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: ఢీ 10: సూపర్ డాన్సుల సుప్రీమ్ షో...

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్

మధ్యాహ్నం 12:00 జబర్దస్త్ రిమిక్స్

01:00 మహాతల్లి రిపీట్
01:15 ఫ్రూట్స్ రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు రిపీట్
03:00 తారక్ మామా అయ్యోరామ రిపీట్
03:30 పోవే..పోరా రిపీట్

సాయంత్రం

04:30 నా షో నా ఇష్టం
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా

రాత్రి

07:30 తారక్ మామా అయ్యోరామ
08:00 నా షో నా ఇష్టం
09:00 పటాస్
09:30 అల్లరే అల్లరి
10:00 సరదాగా కాసేపు
10:30 తారక్ మామా అయ్యోరామ రిపీట్
11:00 పటాస్ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

- ★ మానస (ఉ.6:00, సా. 6.00, రా. 11.00)
- ★ డా. ఈటీవీ (ఉ. 6:30, 11:00, మ. 3:30. రా. 7:30)
- ★ యోగమంత్ర (ఉ.7:00, సా.5:30, రా. 10:30, 11:30)
- ★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ. 7:30, సా. 5:00, రా. 10:30)
- ★ అమృతం (ఉ. 8:00, మ. 12:30, రా. 8:00)
- ★ హెల్దీ & టేస్టీ – (ఉ. 8:30, మ. 01:00, రా. 8:30)
- ★ ఆరోగ్యమస్తు (ఉ. 09:00, 10:30, మ. 3:00, రా. 09:00)
- ★ జీవనరేఖ – విమెన్స్ హెల్త్ (ఉ. 9:30, సా. 4:00)
- ★ బాడీ మైండ్ & సోల్– అంతరంగం (ఉ. 10:00)
- ★ విహారి (మ. 12:00, సా. 6:30, రా. 10:00)
- ★ హెల్దీ డయాబెటిక్ (మ. 1:30)
- ★ జీవనరేఖ చైల్డ్ కేర్ - (మ. 2:00, రా. 7:00)
- ★ బాడీ మైండ్ & సోల్ - సుఖ జీవనం (మ. 2:30, రా. 09:30).

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు, 7-00: సన్‌రైజ్ సినిమా: దొరకని దొంగ (కృష్ణ, రజని), 10-00: మార్నింగ్ షో: ఏది నిజం? (నాగభూషణం. జానకి), మధ్యాహ్నం: 1-00: మాట్నీ: వీడెవడండీ బాబు! (మోహన్‌బాబు శిల్పాశెట్టి), సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: దెయ్యాలమేడ (కార్తీక్, అంబిక), రాత్రి: 7-00: ఫస్ట్‌షో: శభాష్ సూరి(ఎన్టీఆర్, కృష్ణకుమారి), 10-00 సెకండ్ షో: దొంగ కోళ్ళు (రాజేంద్రప్రసాద్, సుమలత).

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - మష్రూమ్ మసాలా గారెలు, జొన్న గోంగూర పులిహోర, ఉ.8.00, రా.9:00: బ్రేక్ ఫాస్ట్ షో – మిల్లెట్ సాసేజ్ బ్రాత్, లీఫీ అండ్ వెజ్జి రెడ్ రైస్, ఉ.11.00, రా.10.45: గోరు ముద్దలు – హెల్తీ పౌడర్ విత్ బనానా, ఉ.11.15, రా.8:30: డైట్ మెనూ – మ్యాంగో సలాడ్, ఉ.11.30, రా.8:00: బాబాయ్ హోటల్ - పెసర కట్టు, బెండకాయ వేపుడు, మ.12.00: టేస్ట్ ఆఫ్ ఇండియా - గోవన్ సోరక్ కర్రీ - గోవన్ క్యూసైన్, మ.12.15, రా.10:15: మమ్మీస్ కిచెన్ – మాక్రోనీ చీజ్ బాల్స్, మ.12.30, రా.8.45: సూపర్ చెఫ్ - ఫిష్ కలీయ, మ.12.45: సూప్స్ & స్టార్టర్స్ - ఫ్రైడ్ బట్టర్ చికెన్, మ.1.00: వావ్ ఏమి రుచి (స్క్వేర్స్ స్పెషల్) – మస్టర్డ్ చికెన్ స్క్వేర్స్, మమోడీప్ మస్టర్డ్ వెజిటబుల్స్, మ.1.30, రా.10.00: చటపట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) - తోటకూర గారెలు, మ.1.45: ట్రెండీ ట్రీట్స్, మ.2.30: చోటా చెఫ్ – స్ప్రింగ్ ఆనియన్ స్వీట్ కార్న్ పిజ్జా, సా.5.15: స్నాక్స్ – వంకాయ పకోడీ.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360⁰, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360⁰, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీ విఘ్నేశ్వర స్వామి ఆలయం, చోడవరం, విశాఖ జిల్లా, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360⁰, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి(రిపీట్)

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360⁰, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360⁰, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30తీర్థయాత్ర: శ్రీ సరస్వతి ఆలయం, అనంత సాగరం, మెదక్ జిల్లా, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360⁰, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్).

ఏ ఛానల్లో ఏముంది.. 16-08-2017

ఉదయం: 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం + నిత్య పూజలివిగో, 07-00 విష్ణుసహస్ర నామ స్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు (సహస్ర కలశాభిషేకం), 08-00 శతమానంభవతి, 08-30 పూజకు వేళాయే - వినాయకుడు, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు-కన్నడ, 10-30 లైవ్ పద్మావతి అమ్మవారి కళ్యాణం - తిరుచానూరు, 11-30 ప్రత్యేక వార్తలు - ఆముక్త మాల్యద, **మధ్యాహ్నం:** 12-00 కృష్ణ.. ముకుంద.. మురారి, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్ర నామామృతం, 02-00 కృష్ణ వందే జగద్గురుమ్ - శ్రీమైలవరపు శ్రీనివాసరావు (రిపీట్) 02-30 రా..రా..కృష్ణయ్య (రిపీట్) 03-00 అన్నమయ్య పాటకు పట్టాభిషేకం (రిపీట్), **సాయంత్రం:** 04-30 శ్రీకృష్ణలీలామృతం - డాక్యుమెంటరీ (రిపీట్) 05-00 గోపాలుడే.. గోవిందుడు (రిపీట్) + ప్రత్యేక వార్తలు + ఆళ్వార్ శ్రీసూక్తి, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + ఖడ్గమాలస్తోత్రం, 08-00 భక్తి చైతన్యం, 08-30 మహాలక్ష్మి వైభవం - చాగంటి, 09-00 శ్రీకృష్ణ క్షేత్రదర్శిని, 09-30 దేవీసప్తసతి - శ్రీసామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 మహాభారతం - అనుశాసనిక పర్వం.

ఉదయం: 06-00 శ్రీవిష్ణు సహస్రం, 06-30 గోవింద నామాలు, 7-00 అర్చన, 7-30 శ్రావణలక్ష్మీ నమోస్తుతే, 08-00 మధురాభిషేకం, 09-00 సంపూర్ణ రామాయణం, 11-00 ధర్మసందేహాలు, **సాయంత్రం:** 04-30 పుణ్యక్షేత్రం, 05-00 శ్రావణలక్ష్మీ నమోస్తుతే, 05-30 గోవిందనామాలు, 06-00 శ్రీవిష్ణుసహస్రం, **రాత్రి:** 07-00 భక్తివిశేషాలు, 07-30 అమృతకలశం, 08-00 జన్మాష్టమి వైభవం, 09-00 భజరే నందబాలం, 09-30 లక్ష్మీ వైభవం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తి విశేషాలు.

ఉదయం: 07-30 గోపురం, 08-00 సినిమా: తులసి, 11-00 కామెడి ఖిలాడీలు రిపీట్, **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్ రష్, 01-00 బతుకు జట్కా బండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం రిపీట్, 03-30 వారెవా, **సాయంత్రం:** 04-00 కామెడి ఖిలాడీలు, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమ భాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 రామా సీతా.., **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్దమందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మి, 08-30 పున్నాగ, 09-00 కళ్యాణ వైభోగం, 09-30 ముత్యాలముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 ఇన్‌స్పెక్టర్ కిరణ్, 11-00 సినిమా: లౌక్యం.

ఉదయం: 06-30 సిల్వర్ స్క్రీన్, 07-00 మహాభారతం, 08-00 రాశి ఫలాలు - దిన ఫలం, 08-30 ఫన్‌టైమ్, 09-00 సినిమా: దొంగాట, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 చిన్నారి పెళ్లికూతురు, 01-00 సంసారం ఒక చదరంగం, 02-00 కుంకుమపువ్వు, 02-30 బిగ్ బాస్ రిపీట్, **సాయంత్రం:** 04-00 సినిమా: జ్యోతి లక్ష్మీ, 05-30 ఒకే జాను, 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 చిన్నారి పెళ్లికూతురు, **రాత్రి:** 07-00 లక్ష్మీ కళ్యాణం, 07-30 అష్టాచమ్మా, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 మల్లీశ్వరి, 09-30 బిగ్ బాస్, 10-30 బిగ్ బాస్ రిపీట్.

ఉదయం: 06-00 టెలిషాపింగ్ 07-00 సకలసిద్ధి, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం, 08-30 నాటు వైద్యం, 09-00 సినిమా: స్నేహమంటే ఇదేరా, 12-00 నువ్వు నాకు నచ్చావ్ (రిపీట్), 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి 02-30 నాగిని 2 రిపీట్, 03-00 సినిమా: ఒక్కడు, 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 నాగిని 2, 08-00 నువ్వు నాకు నచ్చావ్, 08-30 శనీశ్వరుని దివ్య చరిత్ర, 09-00 నందిని, 09-30 అగ్నిపూలు, 10-00 సినిమా: కృష్ణగాడి వీర ప్రేమ గాథ.

ఉదయం: 06-00 బిఫోర్ సన్‌సెట్, 07-30 టీవీ స్పెషల్ : ద గాడ్‌ఫాదర్, 07-45 టీవీ స్పెషల్ : బ్లాక్ మాస్, 07-59 ఐరన్ మ్యాన్, 10-06 ఏజెంట్ కోడి బ్యాంక్స్ 2 : డెస్టినేషన్ లండన్, 11-55 అర్గో, మధ్యాహ్నం: 01-59 ఎస్కేప్ టు విక్టరి, సాయంత్రం: 04-04 గెట్ స్మార్ట్, 06-00 ద అకౌంటెంట్, రాత్రి: 08-00 ద డార్క్ నైట్ రైజెస్, 11-07 డీప్ బ్లూ సీ.

గో సంరక్షణ మనందరి బాధ్యత కావాలి

వేడుకగా ఎస్వీ గోశాలలో గోపూజోత్సవం

తుమ్మలగుంట, తిరుపతి (గ్రామీణ), న్యూస్‌టుడే: గో సంరక్షణ మనందరి బాధ్యత కావాలని తితిదే సంయుక్త కార్యనిర్వహణాధికారి పోలా భాస్కర్ పేర్కొన్నారు. తుమ్మలగుంట సమీపంలోని ఎస్వీ గోసంరక్షణ శాలలో మంగళవారం గోకులాష్టమిని పురస్కరించుకుని గోపూజోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, గోపూజ చేశారు. అనంతరం శ్రీ వేంకటేశ్వర దివ్య మహామంత్ర స్థూపం వద్ద హోమపూజలు చేశారు. తితిదే ఎస్వీ గోసంరక్షణ శాల సంచాలకుడు డాక్టర్ కె.హరినాథరెడ్డి మాట్లాడుతూ గో సంరక్షణతోనే మనమందరం సుభిక్షంగా ఉంటామని పేర్కొన్నారు. గోవులను సంరక్షించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. గో సంరక్షణే ధ్యేయంగా తితిదే కృషి చేస్తోందన్నారు. దీనికోసం ఒక ట్రస్టు ఏర్పాటుచేసి రూ. కోట్లు ఖర్చుచేస్తోందన్నారు. ఇస్కాన్ పీఆర్‌వో లీలా పారాయణదాస్ మాట్లాడుతూ గోవులకోసం పూర్వకాలంలో రాజులు ప్రాణాలను పోగొట్టుకున్నారని పురాణాల ద్వారా తెలుస్తోందన్నారు. సమాజంలో ప్రజలు గోవులు, స్త్రీలు, పిల్లలు, వయోవృద్ధులు, భగవత్సేవకుల పట్ల సత్ప్రవర్తన కలిగి ఉండాలన్నారు. అప్పుడే ప్రశాంతమైన జీవనం సాగిస్తారని చెప్పారు. తితిదే ఏవీఎస్‌వో సుకుమార్ గోశాలకు రూ.2 వేలు విరాళం అందించారు. అంతకుముందు గోశాల సంచాలకుడు గోవు పాలు పితికి వేణుగోపాలస్వామి ఆలయంలో పూజలు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు, కోలాటాలు, చెక్కభజనలు, పిల్లనగ్రోవి నృత్యాలు, అన్నమాచార్య కళా మందిరం కళాకారుల గాత్రకచేరి ప్రేక్షకులను అలరించాయి. కార్యక్రమంలో డిప్యూటీ ఈవోలు వరలక్ష్మి, దేవేంద్రబాబు, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ మనోహర్, గోశాల సహాయ సంచాలకుడు డాక్టర్ నాగరాజు, తితిదే ఇంజినీరింగ్, గోశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


గోవు పాలు పితుకుతున్న గోశాల సంచాలకులు డాక్టర్ కె.హరినాథరెడ్డి


గోపూజ చేస్తున్న తితిదే జేఈవో పోలా భాస్కర్

ఆడికృత్తిక ఉత్సవం.. ఉప్పొంగిన భక్తజనం

ఆనందగిరి(పాకాల), న్యూస్‌టుడే: ఆడికృత్తిక పర్వదినాన ఆనందగిరి హరోంహర నామ స్మరణతో మార్మోగింది. మంగళవారం తెల్లవారుజాము నుంచే పరిసర ప్రాంతాల నుంచి స్వామి దర్శనానికి వచ్చిన భక్తులతో ఆనందగిరి కిటకిటలాడింది. ఊట్లవారిపల్లి ముఖద్వారం వద్దనే పోలీసులు వాహనాలను నియంత్రించాల్సి వచ్చింది. తెల్లవారుజామున నిర్వహించిన పాలకావడి అభిషేకంతో గురువారం నాటి పూజలు ప్రారంభమయ్యాయి. అనంతరం 11.30 గంటలకు స్వామివారి కల్యాణోత్సవాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. స్వామివారికి చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి పట్టువస్త్రాలు సమర్పించారు. కార్యనిర్వహణాధికారి సీతారామిరెడ్డి ఆధ్వర్యంలో అధికారులు ఆలయ లాంఛనాలతో స్వాగతం పలికారు. రాత్రి పుష్పపల్లకీ సేవను కనుల పండువగా నిర్వహించారు. ఆలయ అభివృద్ధి మండలి ఛైర్మన్ ఆనంద్‌చౌదరి, కార్యనిర్వహణాధికారి సీతారామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


పట్టువస్త్రాలు తీసుకెళుతున్న ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి


కార్తికేయ అలంకరణలో దేవేరులతో స్వామివారు


విజ్ఞానగిరిపై వరుసలో నిరీక్షిస్తున్న భక్తులు

హరో..హరా..

- పులకించిన విజ్ఞానగిరి
- కుమారస్వామికి కావిళ్లు సమర్పణ

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: ఎటుచూసినా.. భక్తజన సందోహమే.. ఎటు విన్నా.. శరవణభవుని నామస్మరణలే. ఆడికృత్తికను పురస్కరించుకుని విజ్ఞానక్షేత్రంగా పేరొందిన శ్రీకాళహస్తి భక్తజన సంద్రంగా మారింది. సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో సందడిగా మారింది. పసుపు వస్త్రాలను ధరించి.. భక్తిశ్రద్ధలతో తలనీలాలు సమర్పించి.. కావిళ్లు పట్టుకుని వచ్చే భక్తుల భగవన్నామ స్మరణలతో శ్రీకాళహస్తి క్షేత్రం పులకించిపోయింది. ఆడికృత్తిక వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం ఉదయం నుంచి రాత్రి వరకు విజ్ఞానగిరిపై కొలువుదీరిన కుమారస్వామిని దర్శించుకునేందుకు అశేష రీతిలో భక్తులు తరలివచ్చారు. భక్తుల మధ్య తొక్కిసలాటలు లేకుండా చేసే ప్రయత్నంలో ఈ దఫా క్యూలైన్ల వ్యవస్థను పకడ్బందీగా ఏర్పాటు చేశారు. నారదపుష్కరిణిలోనూ భక్తులెవ్వరూ లోనికి వెళ్లకుండా చుట్టూ కంచె వేయడం, గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచడం, పుణ్యస్నానాలు చేసేందుకు ప్రత్యేక స్నాన ఘట్టాలను ఏర్పాటు చేయడంతో ఇబ్బందులు తప్పాయి. తలనీలాలు సమర్పించే ప్రదేశంలోనూ ఏర్పాట్లు బాగా చేపట్టారు. విజ్ఞానగిరిపై కొలువుదీరిన కుమారస్వామికి మంగళవారం విశేష అభిషేకాలు నిర్వహించారు. అనంతరం స్వామి వారి ధృవమూర్తిని వెండి ఉడుపులతో ప్రత్యేకంగా అలంకరణలు చేపట్టారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తల మండలి అధ్యక్షుడు గురవయ్యానాయుడు, ఈవో భ్రమరాంబ, ధర్మకర్తల మండలి సభ్యులు, ఆలయ అధికారులు పలువురు పాల్గొన్నారు. ఉదయం నుంచి రాత్రి వరకు దాదాపు యాభై వేలకు పైగా భక్తులు సుబ్రహ్మణ్యస్వామిని దర్శించుకున్నట్లు ఆలయ అధికారులు భావిస్తున్నారు.


కుమారస్వామికి విశేష అలంకరణ

భక్తజన ప్రవాహం

- కిటకిటలాడిన గుడివంక
- కిక్కిరిసిన కొండదారులు

గుడుపల్లె మండలం గుడివంకలో వెలసిన వళ్లీ, దేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామి ఆడికృత్తిక బ్రహ్మోత్సవాల్లో పతాకఘట్టం మంగళవారం అద్భుతంగా ఆవిష్కృతమైంది. మూడు రాష్ట్రాల నుంచి లక్షలాది మంది భక్తులు వివిధ రకాల కావిళ్లతో, బండలు లాగుతూ, శూలాలు గుచ్చుకొని, క్రేన్‌కు వేలాడుతూ... పలు విన్యాసాలతో స్వామి సన్నిధికి చేరుకొని మొక్కులు చెల్లించుకున్నారు. గుడివంక మార్గాలన్నీ భక్తులతో కిటకిటలాడాయి. ప్రధానమార్గాలు జనప్రవాహాన్ని తలపించాయి. కొండమార్గమైతే ఇసుక వేస్తే రాలనంతగా జనంతో కిక్కిరిసిపోయింది. సాయంత్రం వర్షం పడటంతో భక్తులు స్వల్ప ఇబ్బందులకు గురయ్యారు. ఒక్కసారిగా అందరూ వెనుదిరగడంతో మార్గాలు స్తంభించిపోయాయి.

- న్యూస్‌టుడే, గుడుపల్లె


వీపునకు కొక్కీలు వేసుకొని క్రేన్‌లో వేలాడుతూ తరలి వచ్చిన కర్ణాటక భక్తులు


స్వామి దర్శనానికి కొండెక్కుతున్న భక్తజనం



ముఖ్యమైన తేదీలు

- ★ యూపీఎస్సీలోని వివిధ ఉద్యోగాలకు దరఖాస్తు చేయడానికి: *31* ఆగస్టు
- ★ ఇంటెలిజెన్స్ బ్యూరోలోని ఉద్యోగాలకు దరఖాస్తు చేయడానికి: *2* సెప్టెంబరు
- ★ నిట్ రూర్కెలాలోని ఉద్యోగాలకు చివరి తేదీ: *11* సెప్టెంబరు
- ★ యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్‌లో నాన్‌టీచింగ్ పోస్టులకు: 18 సెప్టెంబరు



ప్రతిభ

3562 ప్రొబేషనరీ ఆఫీసర్లు

ఉద్యోగాలు

ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ బ్యాంకింగ్ పర్సనల్ సెలక్షన్ ప్రొబేషనరీ ఆఫీసర్లు/ మేనేజ్‌మెంట్ ట్రెయినీస్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది.

- ★ మొత్తం ఖాళీలు: 3562
- ★ అర్హత: ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి.
- ★ వయసు: 1 ఆగస్టు 2017 నాటికి 20 నుంచి 30 సంవత్సరాల మధ్య వయసున్నవారు అర్హులు. ఎస్సీ/ ఎస్టీ అభ్యర్థులకు అయిదు సంవత్సరాలు, ఓబీసీ (నాన్ క్రీమీ లేయర్) అభ్యర్థులకు మూడు సంవత్సరాలు, పీడబ్ల్యూడీ అభ్యర్థులకు పది సంవత్సరాలు వయోపరిమితిలో మినహాయింపు లభిస్తుంది.
- ★ ఎంపిక: ఆన్‌లైన్ రాతపరీక్ష (ప్రిలిమ్స్, మెయిన్), ఇంటర్వ్యూ ఆధారంగా.
- ★ **పరీక్ష విధానం:**
- ★ **ప్రిలిమినరీ ఎగ్జామినేషన్:** ఇంగ్లిష్ లాంగ్వేజ్ (30 ప్రశ్నలు, 30 మార్కులు), క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్ (35 ప్రశ్నలు, 35 మార్కులు), రీజనింగ్ ఎబిలిటీ (35 ప్రశ్నలు, 35 మార్కులు) నుంచి మొత్తం 100 ప్రశ్నలు ఇస్తారు. మొత్తం మార్కులు: 100. కాల వ్యవధి: 1 గంట.
- ★ **మెయిన్ ఎగ్జామినేషన్:** రీజనింగ్ అండ్ కంప్యూటర్ ఆప్టిట్యూడ్ (45 ప్రశ్నలు, 60 మార్కులు, 60 నిమిషాలు), జనరల్/ ఎకానమీ/ బ్యాంకింగ్ అవేర్‌నెస్ (40 ప్రశ్నలు, 40 మార్కులు, 35 నిమిషాలు), ఇంగ్లిష్ లాంగ్వేజ్ (35 ప్రశ్నలు, 40 మార్కులు, 40 నిమిషాలు), డేటా అనాలిసిస్ అండ్ ఇంటర్‌ప్రిటేషన్ (35 ప్రశ్నలు, 60 మార్కులు, 45 నిమిషాలు) నుంచి మొత్తం 155 ప్రశ్నలు ఇస్తారు. మొత్తం మార్కులు 200. కాల వ్యవధి: 3 గంటలు. ఇవి కాక ఇంగ్లిష్ లాంగ్వేజ్ (లెటర్ రైటింగ్ అండ్ ఎస్సే) నుంచి 25 మార్కులకు రెండు ప్రశ్నలు ఇస్తారు. దీనికి 30 నిమిషాల వ్యవధి ఉంటుంది.
- ★ ప్రిలిమ్స్, మెయిన్స్ రెండింటిలో నెగెటివ్ మార్కింగ్ ఉంటుంది.
- ★ దరఖాస్తు రుసుము: ఎస్సీ/ ఎస్టీ/ పీడబ్ల్యూడీ అభ్యర్థులు రూ.100, ఇతరులు రూ.600 దరఖాస్తు రుసుమును ఆన్‌లైన్ పేమెంట్ ద్వారా చెల్లించాల్సి ఉంటుంది.
- ★ ప్రిలిమినరీ పరీక్ష తేదీలు: అక్టోబరు 7, 8, 14, 15
- ★ మెయిన్ ఎగ్జామినేషన్: 26 నవంబరు
- ★ తెలుగు రాష్ట్రాలకు పరీక్ష కేంద్రాలు (ప్రిలిమ్స్): చీరాల, చిత్తూరు, గుంటూరు, కాకినాడ, కర్నూలు, నెల్లూరు, ఒంగోలు, పుత్తూరు, రాజమండ్రి, శ్రీకాకుళం, తిరుపతి, విజయవాడ, విశాఖపట్నం, విజయనగరం, హైదరాబాద్, కరీంనగర్, ఖమ్మం, వరంగల్.
- ★ మెయిన్స్: గుంటూరు, కర్నూలు, విజయవాడ, విశాఖపట్నం, హైదరాబాద్.

★ చివరి తేదీ: ***5 సెప్టెంబరు***

వెబ్‌సైట్: **www.ibps.in**

నిట్, రూర్కెలాలో 203 ఖాళీలు

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, రూర్కెలా ఇంజినీరింగ్, ఆర్కిటెక్చర్, సైన్స్, హ్యూమానిటీస్, మేనేజ్‌మెంట్ విభాగాల్లో ఫ్యాకల్టీ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- ✲ మొత్తం ఖాళీలు: 203 (అన్‌రిజర్వ్‌డ్ - 55, ఎస్సీ - 40, ఎస్టీ - 26, ఓబీసీ - 82)
- ✲ అసిస్టెంట్ ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, ప్రొఫెసర్
- ✲ ఖాళీ ఉన్న విభాగాలు/ స్పెషలైజేషన్స్/ అకడెమిక్ గ్రూప్‌లు: బయోటెక్నాలజీ అండ్ మెడికల్ ఇంజినీరింగ్, సివిల్ ఇంజినీరింగ్, కెమికల్ ఇంజినీరింగ్, సెరామిక్ ఇంజినీరింగ్, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్, కెమిస్ట్రీ, ఎర్త్ అండ్ అట్మాస్ఫియరిక్ సైన్స్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ ఇంజినీరింగ్, ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్, ఫుడ్ ప్రాసెస్ ఇంజినీరింగ్, హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్, ఇండస్ట్రియల్ డిజైన్, లైఫ్ సైన్స్, మ్యాథమెటిక్స్, మెకానికల్ ఇంజినీరింగ్, మెటలర్జికల్ అండ్ మెటీరియల్స్ ఇంజినీరింగ్, మైనింగ్ ఇంజినీరింగ్, ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్, ఫిజిక్స్ అండ్ ఆస్ట్రానమీ, స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్.

అర్హతలు: ఇంజినీరింగ్ విభాగంలో పోస్టులకు ప్రథమ శ్రేణి మార్కులతో సంబంధిత విభాగంలో బీఈ/ బీటెక్ ఉత్తీర్ణులై ఉండాలి.

- ★ ఇండస్ట్రియల్ డిజైన్‌కి 60 శాతం మార్కులతో బీటెక్/ బీడీఈఎస్‌తోపాటు సంబంధిత విభాగంలో పీహెచ్‌డీ అవసరం.
- ★ ఆర్కిటెక్చర్ విభాగానికి ప్రథమ శ్రేణిలో బీఆర్క్, ఎంఆర్క్/ పీహెచ్‌డీ ఉత్తీర్ణులై ఉండాలి.
- ★ సైన్స్/ హ్యూమానిటీస్, సోషల్ సైన్సెస్ విభాగాలకు సంబంధిత విభాగంలో ప్రథమ శ్రేణి మార్కులతో మాస్టర్స్ డిగ్రీ, పీహెచ్‌డీ ఉత్తీర్ణులై ఉండాలి.
- ★ స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ పోస్టులకు మేనేజ్‌మెంట్‌లో ప్రథమ శ్రేణి మార్కులతో ఎంబీఏ/ పీడీడీబీఎం తోపాటు పీహెచ్‌డీ అవసరం.
- ★ ఎంపిక: ఇంటర్వ్యూ ఆధారంగా.
- ★ దరఖాస్తు: ఆన్‌లైన్‌లో.

చివరి తేదీ: *11 సెప్టెంబరు*

వెబ్‌సైట్: nitrkl.ac.in

యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్

యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ నాన్‌టీచింగ్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- ★ మొత్తం ఖాళీలు: 15.
- ★ డాక్యుమెంటేషన్ కమ్ టెక్నికల్ అసిస్టెంట్/ లైబ్రేరియన్ - 1.
- ★ సీనియర్ అసిస్టెంట్ - 2 (ఏదైనా డిగ్రీతోపాటు సంబంధిత విభాగంలో అనుభవం అవసరం).
- ★ జూనియర్ ఆఫీస్ అసిస్టెంట్ - 1.
- ★ స్టెనోగ్రాఫర్ - 4 (ఏదైనా డిగ్రీతోపాటు లోయర్ స్టెనోగ్రఫీ, టైప్ రైటింగ్‌లో సర్టిఫికెట్, కంప్యూటర్ పరిజ్ఞానం అవసరం).
- ★ ల్యాబొరేటరీ అటెండెంట్ - 1.
- ★ ప్రొఫెషనల్ అసిస్టెంట్ - 2. (లైబ్రరీ సైన్స్/ లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్‌లో 55 శాతం మార్కులతో మాస్టర్స్ డిగ్రీ లేదా తత్సమాన అర్హతతోపాటు అనుభవం ఉండాలి. కంప్యూటర్ అప్లికేషన్‌లో డిప్లొమా ఉన్నవారికి ప్రాధాన్యం లభిస్తుంది.
- ★ జూనియర్ ప్రొఫెషనల్ అసిస్టెంట్ - 1.
- ★ లైబ్రరీ అటెండెంట్ - 2 (ఎస్ఎస్‌సీ లేదా తత్సమాన అర్హతతోపాటు సంబంధిత విభాగంలో సర్టిఫికెట్ అవసరం).
- ★ మెస్ సూపర్‌వైజర్ - 1.
- ★ దరఖాస్తు: 18 ఆగస్టు నుంచి 18 సెప్టెంబరు వరకు ఆన్‌లైన్ దరఖాస్తులు అందుబాటులో ఉంటాయి.

★ పూర్తి చేసిన దరఖాస్తులు చేరడానికి చివరి తేదీ:

29 సెప్టెంబరు

★ వెబ్‌సైట్: **uohyd.ac.in**

ఇంటెలిజెన్స్ బ్యూరోలో 1300 ఖాళీలు



కేంద్ర హోం మంత్రిత్వ శాఖ పరిధిలోని ఇంటెలిజెన్స్ బ్యూరో అసిస్టెంట్ సెంట్రల్ ఇంటెలిజెన్స్ ఆఫీసర్ గ్రేడ్-2/ ఎగ్జిక్యూటివ్ ఎగ్జామ్ 2017 కోసం నోటిఫికేషన్ విడుదల చేసింది.

- ★ **పోస్టు పేరు:** అసిస్టెంట్ సెంట్రల్ ఇంటెలిజెన్స్ ఆఫీసర్/ ఎగ్జిక్యూటివ్
- ★ **ఖాళీలు:** 1300 (అన్ రిజర్వ్‌డ్ - 951, ఓబీసీ - 184, ఎస్సీ - 109, ఎస్టీ - 56).
- ★ **అర్హత:** ఏదైనా గ్రాడ్యుయేషన్ ఉత్తీర్ణులై ఉండాలి. కంప్యూటర్ పరిజ్ఞానం ఉంటే మంచిది.
- ★ **వయసు:** 18 నుంచి 27 సంవత్సరాల మధ్య వయసున్నవారు అర్హులు. ఎస్సీ/ఎస్టీ అభ్యర్థులకు అయిదేళ్లు, ఓబీసీ అభ్యర్థులకు మూడేళ్లు వయోపరిమితిలో మినహాయింపు లభిస్తుంది.
- ★ **ఎంపిక:** రాతపరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా.
- ★ **పరీక్ష విధానం:** టైర్ - 1, టైర్ - 2 అనే రెండు రాత పరీక్షలు నిర్వహిస్తారు.
- ★ **టైర్ – 1:** ఆబ్జెక్టివ్ విధానంలో ఉంటుంది. జనరల్ అవేర్‌నెస్, క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్, లాజికల్/ ఎనలిటికల్ ఎబిలిటీ, ఇంగ్లిష్ లాంగ్వేజ్ నుంచి 100 ప్రశ్నలు ఇస్తారు. 100 మార్కులు. వ్యవధి: 60 నిమిషాలు. నెగెటివ్ మార్కింగ్ ఉంటుంది. టైర్ - 1లో అర్హత సాధించిన అభ్యర్థులకు టైర్ - 2 పరీక్ష నిర్వహిస్తారు.
- ★ **టైర్ – 2:** డిస్క్రిప్టివ్ తరహాలో ఉంటుంది. ఎంపిక చేసిన అంశంపై ఎస్సే రాయాల్సి ఉంటుంది (దీనికి కేటాయించిన మార్కులు 30). మరో ప్రశ్నగా 20 మార్కులకు ఇంగ్లిష్ కాంప్రెహెన్షన్ అండ్ ప్రిసైజ్ రైటింగ్ ఉంటుంది. మొత్తం వ్యవధి - 60 నిమిషాలు.
- ★ టైర్ - 2లో అర్హత సాధించిన అభ్యర్థులకు 100 మార్కులకు ఇంటర్వ్యూ నిర్వహిస్తారు.
- ★ తెలుగు రాష్ట్రాలకు పరీక్ష కేంద్రాలు: విజయవాడ, హైదరాబాద్.
- ★ దరఖాస్తు: ఆన్‌లైన్‌లో.

★ చివరి తేదీ: ***2 సెప్టెంబరు***

★ వెబ్‌సైట్: **www.mha.nic.in**

యూపీఎస్సీ

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ) ఆన్‌లైన్ రిక్రూట్‌మెంట్ అప్లికేషన్ ద్వారా కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- ★ అసిస్టెంట్ డైరెక్టర్ (కెమిస్ట్రీ) - 1.
- ★ అసిస్టెంట్ ఇంజినీర్ (ఎలక్ట్రికల్ - 1, మెకానికల్ - 2).
- ★ స్పెషలిస్ట్ గ్రేడ్ 3 అసిస్టెంట్ ప్రొఫెసర్ (అనాటమీ - 8, అబ్‌స్టెట్రిక్స్ అండ్ గైనకాలజీ - 13, ఆప్తల్మాలజీ - 3, ఆర్థోపెడిక్స్ - 1, పీడియాట్రిక్ కార్డియాలజీ - 2, రేడియో థెరపీ - 10).
- ★ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ - 6.
- ★ డ్రిల్లర్ ఇన్‌ఛార్జ్ - 5.
- ★ లెక్చరర్ (మెకానికల్ - 1, ఎలక్ట్రికల్ - 1).
- ★ అర్హతలు, వయసు మొదలైన వివరాల కోసం వెబ్‌సైట్ చూడొచ్చు.
- ★ ఎంపిక: ఇంటర్వ్యూ ఆధారంగా.

★ చివరి తేదీ: ***31 ఆగస్టు***

★ వెబ్‌సైట్: **www.upsconline.nic.in**

ఎగ్జిక్యూటివ్‌లు

ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కార్పొరేషన్ లిమిటెడ్ కింది ఎగ్జిక్యూటివ్ పోస్టులను భర్తీ చేయనుంది.

- ★ హ్యూమన్ రిసోర్స్ ఎగ్జిక్యూటివ్ - 20
- ★ ఫైనాన్స్ అండ్ అకౌంట్స్ ఆఫీసర్ - 5
- ★ అఫీషియల్ లాంగ్వేజ్ ఆఫీసర్ - 2
- ★ ఎంపిక: యూజీసీ - నెట్ నవంబరు 2017లో సాధించిన స్కోరు ఆధారంగా.
- ★ అర్హతలు, వయసు మొదలైన పూర్తి వివరాలకు వెబ్‌సైట్ చూడొచ్చు.

★ వెబ్‌సైట్: **www.ongcindia.com**

Mail your feedback to

pratibhadesk@eenadu.net

ప్రవేశాలు

యూజీసీ నెట్ - 2017

సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ ప్రొఫెసర్/ జూనియర్ రిసెర్చ్ ఫెలోషిప్ అర్హత కోసం నిర్వహించే యూజీసీ - నేషనల్ ఎలిజిబిలిటీ టెస్ట్ (నవంబరు 2017)కు నోటిఫికేషన్ విడుదల చేసింది.

- ★ అర్హత: హ్యూమానిటీస్/ సోషల్ సైన్స్/ మేనేజ్‌మెంట్/ సైన్స్/ ఆర్ట్స్ విభాగాల్లో 55 శాతం మార్కులతో పీజీ లేదా తత్సమాన అర్హత అవసరం.
- ★ వయసు: అసిస్టెంట్ పోస్టులకు గరిష్ఠ వయోపరిమితి లేదు. జూనియర్ రిసెర్చ్ ఫెలోషిప్ కోసం దరఖాస్తు చేసుకునే అభ్యర్థుల వయసు 1 నవంబరు 2017 నాటికి 28 సంవత్సరాలకు మించకూడదు.
- ★ పరీక్ష ఫీజు: జనరల్ అభ్యర్థులు రూ.1000, ఓబీసీ అభ్యర్థులు రూ.500, ఎస్సీ/ ఎస్టీ/ పీడబ్ల్యూడీ అభ్యర్థులు రూ.250 పరీక్ష ఫీజు చెల్లించాల్సి ఉంటుంది.
- ★ పరీక్ష విధానం: ఆబ్జెక్టివ్ తరహాలో నిర్వహించే ఈ పరీక్షలో మొత్తం మూడు పేపర్లు ఉంటాయి.
- ★ పేపర్ - 1: 50 ప్రశ్నలు, 100 మార్కులు, సమయం 1 గంట 15 నిమిషాలు.
- ★ పేపర్ - 2: 50 ప్రశ్నలు, 100 మార్కులు, సమయం 1 గంట 15 నిమిషాలు
- ★ పేపర్ - 3: మొత్తం మార్కులు 150. 75 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి 2.30 గంటలు.
- ★ తెలుగు రాష్ట్రాలకు పరీక్షా కేంద్రాలు: గుంటూరు, తిరుపతి, విశాఖపట్నం, హైదరాబాద్, వరంగల్.
- ★ దరఖాస్తు: ఆన్‌లైన్‌లో.
- ★ పరీక్ష తేదీ: 5 నవంబరు

★ చివరి తేదీ: ***11 సెప్టెంబరు***

వెబ్‌సైట్: **cbsenet.nic.in**

ఇండో టిబెటన్ బోర్డర్ పోలీస్ ఫోర్స్

కేంద్ర హోం మంత్రిత్వ శాఖ పరిధిలోని ఇండో టిబెటన్ బోర్డర్ పోలీస్ ఫోర్స్ సబ్‌ఇన్‌స్పెక్టర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- ★ ఖాళీలు: సబ్‌ఇన్‌స్పెక్టర్ (ఓవర్‌సీర్) - 21.
- ★ అర్హత: మెట్రిక్యులేషన్/ తత్సమాన ఉత్తీర్ణతతోపాటు సివిల్ ఇంజినీరింగ్‌లో డిప్లొమా అవసరం.
- ★ వయసు: 20 నుంచి 25 సంవత్సరాల మధ్య ఉండాలి.
- ★ దరఖాస్తు: ఆన్‌లైన్‌లో. ★ చివరి తేదీ: ***22 సెప్టెంబరు***

★ వెబ్‌సైట్: **www.itbpolice.nic.in**

IBPS - RRBs Recruitment

No. of Questions: 80 **Maximum Marks: 80** **Time: 45 Mts.**

ప్రతిభ

IBPS Officers Prelims Model Paper - 2017

(నిన్నటి తరువాయి)

Directions (Q.66 - 70): Study the following information carefully to answer the given questions.

In a college, there were 700 students in 2012. The college offers Engineering in five specializations - Computer Science, Civil, Electrical, Mechanical and Biotechnology. Out of the total number of male students in the college, 30% study Computer Science, 15% study Civil, 18% study Electrical, 12% study Mechanical and the remaining students study Biotechnology. Out of the total number of female students in the college, 35% study Computer Science, 5% study Civil, 20% study Electrical and 15% Study Mechanical. There are 75 female students in Biotechnology.

66. The number of male students in Biotechnology is what percent more than the number of female students studying in the same course?
1) $35\frac{1}{2}$ 2) $37\frac{1}{6}$ 3) $33\frac{1}{3}$
4) $35\frac{1}{8}$ 5) $34\frac{1}{6}$

67. What is the respective ratio between the male students in Computer Science and the number of female students studying in the same course?



1) 15 : 8 2) 13 : 9 3) 8 : 7
4) 10 : 9 5) 4 : 3

68. What is the difference between the total number of female students in Electrical and Mechanical together and total number of males studying in the same courses together?
1) 12 2) 19 3) 15
4) 11 5) 17

69. The total number of male students in Civil and Computer Science together is what percent of the total number of students (male and female) studying in these two courses together?
1) 66 2) 62.5 3) 64
4) 65 5) 60

70. What is the average number of students (male and female) in Mechanical and Biotechnology?
1) 132 2) 124 3) 134
4) 128 5) 138

Directions (Q.71 - 75): What approximate value will come in place of the question mark (?) in the following questions? (You are not expected to calculate the exact value.)

71. 465.84 + 764.86 – 211.99 = ?
1) 1100 2) 1080 3) 1000
4) 1020 5) 1060

72. 149.9% of 149.9 + 149.9 = ?
1) 375 2) 400 3) 350
4) 425 5) 450

73. $3001 \times 749 \div 1001 - 1399 = ?$
1) 650 2) 700 3) 950
4) 850 5) 1000

74. $\sqrt{2642} - \sqrt{1156} + \sqrt{459} = ?$
1) 50 2) 90 3) 40
4) 20 5) 30

75. $\frac{901}{29} \times \frac{91}{301} \div \frac{51}{599} = ?$
1) 140 2) 120 3) 60
4) 80 5) 110

76. A man sold a wristwatch for Rs.2,400 at a loss of twenty five percent. At what rate should he have sold the wrist-watch to earn a profit of twenty five percent?
1) Rs.3,600 2) Rs.4,000
3) Rs.3,500 4) Rs.3,800
5) None of these

77. The average of five numbers is 56. If the average of first four numbers is 54, what is the value of the fifth number?
1) 68 2) 72 3) 56
4) 64 5) None of these

78. If a number is added to seven-ninth of thirty five percent of 900, the value so obtained is 325. What is the number?
1) 60 2) 120 3) 90
4) 180 5) None of these

79. The ratio between the three angles of a quadrilateral is 1 : 4 : 5 respectively. The value of the fourth angle of the quadrilateral is 60°. What is the difference between the value of the largest and the smallest angles of the quadrilateral?
1) 120° 2) 90° 3) 110°
4) 100° 5) None of these

80. What least number should be subtracted from 1740, so that it will be completely divisible by 88?
1) 156 2) 68 3) 58
4) 146 5) None of these

Key

66-3	69-5	72-1	75-5	78-5
67-3	70-3	73-4	76-2	79-1
68-3	71-4	74-3	77-4	80-2.

Explanations

1. A ≤ R ≤ N = G ≥ T > S
Conclusions
I. A < S: Not True
II. A = S: Not True

(2-3):
C > R ≤ E = T
R < Y; U ≥ E
C > R < Y
Y > R ≤ E ≤ U
C > R ≤ E = T ≤ U

2. Conclusions
I. C > Y: Not True
II. U ≥ Y: Not True

3. Conclusions
I. U ≥ R: True
II. T ≤ U: True

(4 – 5):
P ≥ R = B ≤ S
C ≤ B > Z
P ≥ R = B > Z
Z < R = B ≤ S
C ≤ B ≤ S

4. Conclusions
I. Z = P: Not True
II. S ≤ Z: Not True

5. Conclusions
I. C < S: Not True II. C = S: Not True
C is either smaller than or equal to S. Therefore, either Conclusion I or Conclusion II follows.

6.
$L \xrightarrow{+3} O \xrightarrow{-5} J$
$F \xrightarrow{+3} I \xrightarrow{-5} D$
$R \xrightarrow{+3} U \xrightarrow{-5} P$
$I \xrightarrow{+3} L \xrightarrow{+2} N$
$C \xrightarrow{+3} F \xrightarrow{-5} A$

7.
$B \xrightarrow{+1} C \xrightarrow{+2} E \xrightarrow{+3} H \xrightarrow{+4} L \xrightarrow{+5} \boxed{Q}$

(8 – 10):

7th	G
6th	C
5th	D
4th	A
3rd	F
2nd	E
1st	B

8. G lives on the topmost floor.
9. C lives immediately above D's floor.
10. F, D. B and G live on odd numbered floor. C lives on even numbered floor.

(11 – 15):

Person	Pen	Car	Watch
Suman	Parker	Mica	Samay
Mrudula	Cello	City	Citizen
Amir	Lamy	Santro	Timex
Veena	Lexi	WagonR	Titan
Harsh	Pointer	Swift	Fastrack

11. Suman likes Samay watch.
12. Harsh likes Pointer pen.
13. Harsh likes Fastrack watch.
14. Harsh likes Swift car.
15. Veena likes Titan watch.
16. It is requested to send another type of letter. It implies that format and emphasis of different types of letters is different. Again, it is clearly mentioned to send an official letter rather than semi-official letter on this subject.
Therefore, it is possible to send different types of letters on the same subject.
17. Only assumption I is implicit in the statement. The details of passengers are required for booking the tickets.
18. Clearly, both the assumptions are implicit in the statement.
19. The date of birth of Yasir is February 29. It means he was born in a Leap Year.
From statement I:
Leap Year between 2005 and 2011 was 2008.
From statement II:
2012 - 4 = 2008 and 2008 was a Leap year.
20. From statement I:
Out of 42 students, 38 play both chess and cricket and the remaining four play only cricket. Therefore, no student plays only chess.

(21-25):


Left ↑Q ↑R ↑T ↑X ↑U ↑P ↑W ↑V ↑S Right

21. V sits seventh to the right of Q.
22. Q and S are seated at two extreme ends of the line.
23. Three persons - T, X and U - are seated between R and P.
24. T sits fifth to the left of V. Q sits fifth to the left of P. X sits fifth to the left of S.
25. Seventh from the left ⇒ W
Fifth from the right ⇒ U
P sits exactly between U and W.

(26 – 30):

Day	Person	City
Monday	R	New York
Tuesday	M	Bangkok
Wednesday	S	Tokyo
Thursday	O	Paris
Friday	P	Seoul
Saturday	N	Madrid
Sunday	Q	London

26. O attended Seminar on Thursday and Thursday – 1 = Wednesday.
N attended Seminar on Saturday and Saturday – 1 = Friday.
Q attended Seminar on Sunday and Sunday – 1 = Saturday.
S attended Seminar on Wednesday and Wednesday – 1 =Tuesday.
M attended Seminar on Tuesday and Tuesday + 2 = Thursday.
27. N attended Seminar in Madrid on Saturday.
28. P attended Seminar in Seoul on Friday.
29. The combination Thursday - O - Paris is correct.
30. R attended Seminar in New York on Monday.
M attended Seminar exactly between R and S.
P attended Seminar in Seoul on Friday.
31. The inference is definitely false. An example cannot support the inference.
32. The inference seems to be false as the use of term 'most' makes the inference doubtful. But the first part talks about the same.
33. Clearly, the inference is definitely true.
34. The advice is meant for all who are associated with business. Therefore, the inference is probably true.
35. In the passage it is mentioned that the author saw the film 'The wizard Oz' three times. It does not imply that he watches most movies more than twice.
36.



I. ✔ ✕ II. ✕ ✔
Either I or II follows.

(మిగతా వివరణలు రేపటి పేజీల్లో)



ఒకే ప్రశ్న



'ఫాదర్ ఆఫ్ ఆయుర్వేద' అని ఎవరిని అంటారు?





ష్‌ష్‌ష్... సీల్స్ గుర్తుపట్టేస్తాయ్!

'చిన్నీ...' అంటూ అమ్మ మనల్ని పిలిచిందనుకోండి. అది అమ్మ గొంతని మనకు అర్థమైపోతుంది. అలానే మన బంధువులు, చుట్టుపక్కల వారు ఎవరు మాట్లాడినా ఆ గొంతు ఎవరిదో మనం గుర్తుపట్టేస్తాం. ఇది మన మనుషులకు మాత్రమే తెలిసిన విద్య అనుకుంటే పప్పులో కాలేసినట్లేనండోయ్. ఎందుకంటే ఈ పనిని ఓ రకం సీల్‌లు కూడా అవలీలగా చేసేస్తాయట. ఈ మధ్యే పరిశోధనల్లో ఈ గమ్మత్తైన సంగతి తెలిసింది.

❖ సముద్రాల్లో జీవించే సీల్ జలచరాలు తెలుసుగా? వాటిల్లో ఎలిఫెంట్ సీళ్లు అని ఓ రకానివి ఉన్నాయి. వీటిలో మగవాటి ముఖానికి ఏనుగు తొండంలాంటి చిన్న నిర్మాణం ఉండటంతోనే వీటికా పేరు.

❖ సముద్ర తీరాల్లో ఇవి వందల సంఖ్యలో మందలుగా జీవిస్తుంటాయి.

❖ మనం మన చుట్టుపక్కల వారితో ఎలాగైతే కలిసిమెలసి ఉంటామో అలాగే ఒకే మందలో ఉన్నవన్నీ ఎంతో కలుపుగోలుగా ఉంటాయి.

❖ ఇంకా విచిత్రం ఏమిటంటే ఒక దాని గొంతును మరొకటి చక్కగా గుర్తుపట్టేస్తుంది. వచ్చిన శబ్దాన్ని బట్టి అది ఏ సీల్ చేసిన శబ్దమో కూడా మిగిలిన వాటికి తెలిసిపోతుందట. ఆ ధ్వనిని బట్టి అది ఏం చెప్పాలనుకుంటుందో కూడా అర్థం చేసుకుంటుందట.

❖ ఇక పిల్ల సీళ్లు కూడా వీటి శబ్దాల్ని అనుకరిస్తూ ఒక్కో భావానికీ ఒక్కో రకం శబ్దం చేయటం నేర్చేసుకుంటాయి.

❖ శాస్త్రవేత్తలు ఇవి చేసే ధ్వనులు, వాటికి పక్కవి ఎలా ప్రతిస్పందిస్తున్నాయనే విషయాల్ని రికార్డు చేశారు. దానిపై బోలెడు పరిశోధనలు చేసేసి ఈ చిత్రమైన విషయాల్ని బయట పెట్టారు.

మీకు తెలుసా?

- సీళ్లన్నింటిలో ఎలిఫెంట్ సీళ్లే పెద్దవి. వీటిలో సదరన్, నార్త్రన్ సీళ్లని మళ్లీ రెండు రకాలు.
- ఇవి మగవి 20 అడుగుల వరకు పొడవు, నాలుగు వేల కేజీలకుపైగా బరువు పెరుగుతాయి. అంటే మనిషికంటే చాలా పెద్దవన్నమాట.
- 20 ఏళ్లకు పైగా బతుకుతాయివి.
- మందకి కొన్ని మగ సీళ్లు నాయకత్వం వహిస్తాయి.
- వీటి జత సీళ్ల కోసం మగవాటి మధ్యలో పెద్ద యుద్ధాలే జరుగుతాయి.

ఏదీ అంతిమ విజయం కాదు, తదుపరి ఆశయం, లక్ష్యం ఎప్పుడూ ఉండాలి, వాటి సాధన కోసమే కష్టించాలి

– అబ్రహం లింకన్



పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- Pure = శుద్ధమైన
- మక్కువ = ఇష్టం

నవ్వుల జల్లులు!





తండ్రి: ఎప్పుడూ నిద్రేమిట్రా నీకు?

రవి: మీరే కదా నాన్నా! కలలు కనాలి, వాటిని సాధించాలని చెప్పారు!

- వాడపర్తి నవచరణ రాయుడు, గొల్లలవలస



తండ్రి: వాసూ! ప్రోగ్రెస్ కార్డు నాకు చూపించలేదేం?

వాసు: ఆందోళన కలిగించే విషయాలేమీ మీకు తెలియనివ్వకూడదని డాక్టరుగారు అమ్మకు చెబుతుంటే విన్నా డాడీ!

- పి.వి. రమణకుమార్, చిలకలూరిపేట

గణ గణ గణ

ఏంటీ గంట మోత అనకండేం. ఎందుకంటే ఈ గంటకీ మోత మోగేటంత చరిత్ర ఉందండోయ్! అదేంటో తెలుసుకోవాలంటే తెచ్చేసుకోండి..



గబగబా అనండి!

- ▲ SANJEEV'S SIXTH SHEEP IS SICK
- ▲ DOUBLE BUBBLE GUM, BUBBLES DOUBLE.

చిలిపి ప్రశ్న



వినయ్ టూవీలర్‌లో పెట్రోల్ లేకపోయినా వేగంగా వెళుతున్నాడెలా?

- సీహెచ్‌వీవీఎస్ మూర్తి, పాల్వంచ

భాషకూ సంగీతానికీ సంబంధం ఉందా?





ప్రశ్న: **మనం మాట్లాడే భాషకు, సంగీతానికి ఏదైనా సంబంధం ఉందా?**

- కె. లావణ్య, కూచిపూడి

జవాబు: శాస్త్రజ్ఞుల్లో చాలా మంది భాషకు, సంగీతానికి అవినాభావ సంబంధం ఉందని నిర్ధారణకు వచ్చారు. మానవులకు సంగీతానికి స్వాభావికమైన అభినివేశం లేకపోతే వారు మాట్లాడే మాటల్లో శ్రావ్యత, స్వర మాధుర్యం ఉండేవి కావు. ఆ స్వర మాధుర్యమే లేకుంటే మాట్లాడే మాటలు రోబోల నుంచి వెలువడే మాటల్లా, కేవలం శబ్దాల్లా మాత్రమే ఉండేవి. అవి వారి మనోభావాలు, ఆవేశం, సంతోషం, దుఃఖాల్ని వ్యక్తీకరించ లేకపోయేవి.


మానవుల నోటి నుంచి వెలువడే ప్రతి మాటలో ఉదాత్తమైన ఉచ్చారణ, విరామం, స్వర స్థాయి, శ్రుతి ఉంటాయి. మాటలకు సంబంధించిన ఈ ధర్మాలన్నింటినీ కలిపి భాషా శాస్త్రవేత్తలు స్వర జ్ఞానం అంటారు. కాబట్టి మానవులు మాట్లాడే మాటలకు ఉండే ఈ స్వర జ్ఞానం సంగీతంలోని స్వరాలకు దగ్గరగా ఉంటుందని, దాంతో వారి మాటలు వారి మనసులోని భావాల్ని తెలుపుతూ లయబద్ధంగా ఉంటాయని శాస్త్రజ్ఞుల భావన. 'కొందరు మాట్లాడితే వీణ మీటినట్లుంటుంది' అనే వ్యక్తీకరణను మనం వింటుంటాం. ఇప్పటి వరకు జరిగిన అధ్యయనంలో ప్రపంచంలోని ప్రతి సంస్కృతికి సంబంధించిన భాషను మాట్లాడే మాటల్లో సంగీతపు ఛాయలు లేకుండా లేవు.

- ప్రొ॥ ఈ.వి. సుబ్బారావు, హైదరాబాద్

సుడోకు

ఈ సుడోకును 1 నుంచి 9 వరకు అంకెలతో నింపాలి. ప్రతి అడ్డు, నిలువు వరుసల్లోనూ, 3X3 చదరాల్లోనూ అన్ని అంకెలూ ఉండాలి. ఏదీ రెండుసార్లు రాకూడదు.


	4	3	7		5			
		5	2		1		4	
	6	2			4	8		
						4	8	
	8			7			3	
	5	9						
		6	9			5	7	
	7		4		2	1		
			6		7	9	2	



బొమ్మలో ఉన్నవే

బొమ్మలో W ఆంగ్ల అక్షరంతో మొదలయ్యే అంశాలున్నాయి. అవేంటో పట్టుకుని గడుల్లో రాయగలరా?

మొత్తం ఎన్ని?



ఇక్కడున్న బొమ్మలో మొత్తం ఎన్ని చతురస్రాలు ఉన్నాయో లెక్కకట్టగలరా?

సుడోకు:

1	4	3	7	8	5	6	9	2
8	9	5	2	6	1	3	4	7
7	6	2	3	9	4	8	5	1
6	3	7	1	2	9	4	8	5
4	8	1	5	7	6	2	3	9
2	5	9	8	4	3	7	1	6
3	2	6	9	1	8	5	7	4
9	7	8	4	5	2	1	6	3
5	1	4	6	3	7	9	2	8

జవాబులు: బొమ్మలో ఉన్నవే: Well, Wheel, Whale, Wolf, Web, Watermelon, Walrus, Wall **ఒకే ప్రశ్న:** ధన్వంతరి **చిలిపి ప్రశ్న:** టూవీలర్ అంటే సైకిల్ కాబట్టి! **మొత్తం ఎన్ని:** 16



మహిళకు ఇన్నోవా కారు తాళాలను అందజేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు

గిరిజనుల అభివృద్ధికి రూ.3528 కోట్లు

రేణిగుంట, న్యూస్‌టుడే: గిరిజనుల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఈ ఆర్థిక సంవత్సరం గిరిజన ఉప ప్రణాళిక ద్వారా రూ.3,528 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తెలిపారు. స్థానిక విమానాశ్రయం వద్ద జిల్లా గిరిజన సంక్షేమశాఖ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లాలోని 14 మంది గిరిజనులకు ఇన్నోవా కార్లను సీఎం చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 14 మంది లబ్ధిదారుల్లో ఏడుగురు మహిళలు ఉన్నారని తెలిపారు. ఈ వాహనాల ద్వారా జీవన ప్రమాణ స్థాయిని పెంచుకోవాలని, పిల్లలను బాగా చదివించుకోవాలని సూచించారు. ఎస్టీ కార్పొరేషన్ ఎండీ రవీంద్రబాబు మాట్లాడుతూ రూ.15 లక్షలు విలువ చేసే ఈ కార్లను స్టాండప్ పథకం ద్వారా రూ.15.72 కోట్లకు పంపిణీ చేసినట్లు చెప్పారు. పురుషులకు రూ.5 లక్షలు, స్త్రీలకు రూ.6 లక్షల సబ్సిడీని అందించనున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో తంబళ్లపల్లె ఎమ్మెల్యే శంకర్, సత్యవేడు ఎమ్మెల్యే తలారి ఆదిత్య తదితరులు పాల్గొన్నారు.

వృద్ధురాలికి సాయం

రేణిగుంట మండలం కరకంబాడి గ్రామానికి చెందిన వృద్ధురాలు లక్ష్మీకాంతమ్మ తనకు ఆరోగ్యం సరిగ్గాలేదని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. బుధవారం విమానాశ్రయంలో ఆమె ముఖ్యమంత్రిని కలిసి వినతిపత్రం అందజేశారు. వెంటనే స్పందించిన ఆయన ముఖ్యమంత్రి సహాయ నిధి కింద రూ.50 వేలు అందజేస్తామని హామీ ఇచ్చారు.

ఆటోవాలాకు లైసెన్సు మేళా


జిల్లా రవాణాశాఖ ఉప కమిషనర్ సీహెచ్ ప్రతాప్

తిరుపతి(రెవెన్యూ), న్యూస్‌టుడే: జిల్లాలో లైసెన్సులు లేకుండా ఆటోలు నడుపుతున్న వారి సంఖ్య ఎక్కువగా ఉందని జిల్లా రవాణాశాఖ ఉప కమిషనర్ సీహెచ్ ప్రతాప్ పేర్కొన్నారు. రవాణాశాఖ ఉన్నతాధికారుల సూచనల మేరకు నాన్‌ట్రాన్స్‌పోర్టు లైసెన్సు కలిగిన ఆటోవాలాలకు లైసెన్సు జారీకి చర్యలు చేపట్టామన్నారు. బుధవారం నుంచి జిల్లా వ్యాప్తంగా అన్ని కార్యాలయాల్లో ఈ మేళా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని ఆటోడ్రైవర్లు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గతంలో ఉన్నతాధికారులు ఆటో డ్రైవర్‌లకు లైసెన్సుల జారీ మేళా నిర్వహించినట్లు తెలిపారు. విద్యార్హతకు ప్రామాణికంగా అఫిడవిట్‌ను సమర్పించాలన్నారు. నాన్‌ట్రాన్స్‌పోర్టు లైసెన్సు ఉన్న వారికే మేళాలో అవకాశం ఉంటుందన్నారు.

సీఎం చంద్రబాబుకు ఘనవీడ్కోలు

రేణిగుంట, న్యూస్‌టుడే: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడికి మంగళవారం రేణిగుంట విమానాశ్రయంలో నాయకులు ఘనంగా వీడ్కోలు పలికారు. స్వాతంత్ర్య దినోత్సవంలో పాల్గొనడానికి సోమవారం తిరుపతి వచ్చిన విషయం తెలిసిందే. ఆయన మంగళవారం మధ్యాహ్నం 12.20 గంటలకు ఇక్కడి నుంచి ప్రత్యేక విమానంలో రాజమహేంద్రవరం బయలుదేరి వెళ్లారు. ఆయన వెంట జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి అచ్చెన్నాయుడు వెళ్లారు. వీరికి విమానాశ్రయంలో ఎమ్మెల్యేలు సుగుణమ్మ, సత్యప్రభ, శంకర్, ఆదిత్య, తుడా ఛైర్మన్ నరసింహయాదవ్, కలెక్టర్ ప్రద్యుమ్న, ఐజీ ఇక్బాల్, డీఐజీ ప్రభాకర్‌రావు, అర్బన్ ఎస్పీ అభిషేక్ మొహంతి, జేసీ గిరిషా, తుడా కమిషనర్ హరికిరణ్, గిరిజన సంక్షేమాధికారి శ్రీనివాసులు, లీడ్ బ్యాంక్ మేనేజర్ లక్ష్మీనారాయణ తదితరులు వీడ్కోలు పలికారు.

ముఖ్యమంత్రికి వీడ్కోలు పలుకుతున్న నాయకులు, అధికారులు →





సంప్రదాయ కార్యక్రమాన్ని జ్యోతి వెలిగించి ప్రారంభిస్తున్న జిల్లా పాలనాధికారి పీఎస్ ప్రద్యుమ్న దంపతులు



సాంస్కృతి కార్యక్రమాలను తిలకిస్తున్న జిల్లా జడ్జి దుర్గారావు, ఎస్పీ, జేసీ, సబ్ కలెక్టర్లు, అధికారులు

ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు

☛ రాష్ట్రస్థాయి స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా ముగిశాయి ☛ జిల్లా పాలనాధికారి పీఎస్ ప్రద్యుమ్న

చిత్తూరు (జిల్లా సచివాలయం), న్యూస్‌టుడే : తిరుపతిలో రాష్ట్రస్థాయి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు బాగా జరిగాయని, ఇదే విషయంపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దినేష్‌కుమార్ చరవాణి ద్వారా అభినందించారని జిల్లా పాలనాధికారి పీఎస్ ప్రద్యుమ్న తెలిపారు. మంగళవారం రాత్రి జిల్లా పాలనాధికారి క్యాంపు కార్యాలయంలో సంప్రదాయ అధికారుల తేనీటి విందు కార్యక్రమం జరిగింది. కార్యక్రమాన్ని ప్రద్యుమ్న దంపతులు జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. తిరుపతిలో రాష్ట్రస్థాయి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు వైభవంగా నిర్వహించడానికి కృషి చేసిన అధికార యంత్రాంగానికి, సహకరించిన ప్రజలు, ప్రజాప్రతినిధులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు. స్వాతంత్ర్య ఉద్యమస్ఫూర్తితో... ప్రధానమంత్రి పిలుపునిచ్చిన మేరకు 2022 సరికొత్త భారత్ దిశగా ముఖ్యమంత్రి నాయకత్వంలో పనిచేయాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను అలరించాయి. జిల్లా జడ్జి దుర్గారావు, ఎస్పీ రాజశేఖర్‌బాబు, ఎస్వీయూ వీసీ దామోదరం, శ్రీపద్మావతి విశ్వవిద్యాలయం వీసీ దుర్గాభవాని, జిల్లా సంయుక్త పాలనాధికారి పీఎస్ గిరీష, మదనపల్లె, తిరుపతి సబ్‌కలెక్టర్లు వెట్రిసెల్వి, నిశాంత్‌కుమార్, శిక్షణ కలెక్టరు కీర్తి, జేసీ-2 చంద్రమౌళి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

పశుపోషణలో పచ్చిమేతల ప్రాధాన్యం

రోజుకు ఒక పాడి పశువుకు 30-40 కిలోలు, సంవత్సరానికి 11-13 మెట్రిక్ టన్నుల పచ్చిమేత అవసరమవుతుంది. నీటి వసతిగల ఎకరా భూమిలో పండించిన పచ్చిమేత 5-6 పశువుల పోషణకు సరిపోతుంది. పశుగ్రాసాలను సాగు చేయడం వలన సంవత్సరం పొడవునా పచ్చిమేత లభ్యమవడమే కాక దాణా ఖర్చు గణనీయంగా తగ్గుతుందని చిత్తూరు మండల పశువైద్యాధికారి డాక్టర్ చంద్రశేఖర్ తెలిపారు.

పాల ఉత్పత్తి సామర్థ్యం.. జన్యుపరంగా మేలైన జాతితో పాటు 60 శాతం వరకు మేపుపై ఆధారపడి ఉంటుంది. పోషక విలువలతో కూడిన పశుగ్రాసాన్ని పశువుకు అందిస్తే అధిక పాల దిగుబడులు వస్తాయనిపొందవచ్చునని చెప్పారు.

పచ్చిమేత ప్రాముఖ్యత: పశుగ్రాసాల్లో పశువుకు కావలసిన విటమిన్-ఎ, విటమిన్-ఇ, కాల్షియం, భాస్వరం లాంటి ఖనిజ లవణాలు, కొవ్వు పదార్థాలు, పిండి పదార్థాలు, మాంసకృత్తులు సమృద్ధిగా లభ్యమవుతాయి. పశువులకు మంచి పోషక విలువలు కలిగిన పశుగ్రాసాలను మేపటం వలన వ్యాధి నిరోధక శక్తి పెంపొంది ఆరోగ్యంగా ఉంటూ వ్యాధుల బారిన పడవు. పాల ఉత్పత్తి 20-25 శాతం వరకు పెరుగుతుంది. దీంతో రైతుల ఆర్థిక స్థితిగతులు మెరుగుపడతాయి. పునరుత్పత్తి సామర్థ్యం సక్రమంగా ఉంటుంది. పశువులు సకాలంలో ఎదకు వచ్చి చూలు కడతాయి. ఈతల మధ్య వ్యవధి తగ్గుతుంది. సంవత్సరానికి ఒక లేగదూడ, 10 నెలలు పాలు పొందే అవకాశముంటుంది. ఈనిన పశువులు 90 రోజులలో ఎదకు వచ్చి చూడి కడతాయి. లేగదూడలు రోజుకు 500 గ్రాముల చొప్పున బరువు పెరుగుతాయి. పడ్డలు, పెయ్యలు త్వరగా పెరిగి ఎదకు వచ్చి చూలు కడతాయి. పశువులు ఆరోగ్యంగా, బలిష్టంగా ఉండి చక్కటి పని సామర్థ్యం కలిగి ఉంటాయి.



పచ్చిమేత రకాలు

ధాన్యపు జాతి: జొన్న, సజ్జ, మొక్కజొన్న, హైబ్రిడ్ నేపియర్, పారాగడ్డి, ఏపీబీయన్-1, ఏపీబీయన్-2, కో-3, కో-4.

కాయజాతి: పిల్లిపెసర, జనుము, అలసంద, లూసర్న్, బర్సీమ్, హెడ్జ్ లూసర్న్, సిరాట్రో, స్టైలోలు ప్రధానమైనవి.

పశుగ్రాసంగా ఉపయోగపడే చెట్లు: సుబాబుల్, అవిశ, దిరిసెన, రావి, మర్రి, నల్లతుమ్మ మొదలైనవి. ఈ చెట్ల ఆకులు పశువులకు పుష్టికరమైన ఆహారం సమకూరుస్తాయి. పచ్చిమేత కొరతగా ఉన్నప్పుడు ఆకులను ఎండుమేతలో కలిపి పెడితే పాల దిగుబడి తగ్గదు.

నిల్వ చేసుకోవడం: పచ్చిమేతను ఎండపెట్టి కుప్ప వేసుకొని నిల్వ చేసుకోవచ్చు. పాతర వేసి మాగుడు గడ్డిగా నిల్వ చేసుకోవచ్చు.

పచ్చిమేతల సాగు: పశుగ్రాసాల్ని వర్షాకాలంలో అనువైన సమయంలో పెద్దఎత్తున సాగు చేసి 'హే'రూపంలో గాని, సైలేజి రూపంలో గాని నిల్వ చేసుకుని పశుగ్రాసం కొరత సమయంలో వాడుకునే వీలుంటుంది.

పచ్చిమేత వాడే విధానం: పచ్చిమేతను చాఫ్‌కట్టర్‌తో గాని కొడవలితో గాని 1 అంగుళం సైజు ముక్కలుగా కత్తిరించి మేపాలి. ముక్కలు చేసిన పశుగ్రాసాన్ని పశువులు ఇష్టంగా, పూర్తిగా తింటాయి. వృథా కాదు. పచ్చిమేతలో భాగంగా ధాన్యపుజాతి గ్రాసాల్ని కలిపి మేపితే పాల దిగుబడులు పెరుగుతాయి.

జాగ్రత్తలు: విత్తిన 15 రోజుల్లోపు జొన్నజాతి పశుగ్రాసాలను, వాడిపోయిన, పూర్తిగా ఎదగని లేత గడ్డిని పశువులకు మేపకూడదు. ఈ గ్రాసాన్ని తిన్న పశువులు నోటి, ముక్కు నుండి స్రావాలతో, అపస్మారక స్థితిలోకి పోయి చనిపోతాయి.

– న్యూస్‌టుడే, చిత్తూరు (వ్యవసాయం)

బెట్టలో మొక్కజొన్న సంరక్షణ

వర్షాభావ పరిస్థితుల్లో మొక్కజొన్న సంరక్షణకు పాటించాల్సిన మెలకువలను మండల వ్యవసాయ అధికారి మాలతి సూచించారు. వర్షాభావం వల్ల తేలిక నేలల్లో విత్తిన పంటలో ఆకులు ముడుచుకుంటాయి. మొక్కలను కాపాడేందుకు.. లీటరు నీటికి 5 గ్రాములు మల్టీ-'కె' కలిపి పిచికారి చేసుకోవాలి. దీంతో మొక్కజొన్న బెట్టను కొంతవరకు తట్టుకోగలుగుతుంది. ఈ విధానంతో కొన్ని రోజుల వరకు వర్షాభావ పరిస్థితులను అధిగమించే అవకాశం ఉంది.

ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో మొక్కజొన్నను కాండంతొలిచే పురుగు ఆశిస్తుంది. దీంతో పంట నష్టపోయే ప్రమాదం ఉంది. వీటి పిల్లపురుగులు ఆకుల పైనుండే పత్రహరితాన్ని తింటాయి. తర్వాత ముడుచుకుని ఉన్న ఆకు ద్వారా కాండంలోపలికి చేరతాయి. ఈ ఆకులు విచ్చుకున్న తర్వాత పొడవాటి చిల్లులు లేదా చిన్న రంధ్రాలు ఆకులపై ఏర్పడతాయి. ఈ పురుగులు పెద్దవై పెరిగే అంకురాన్ని తినడం వల్ల మొగి ఎండిపోతుంది. దీని నివారణకు కార్బోఫ్యూరాన్ 3జి గుళికలు ఎకరాకు 3 కిలోల చొప్పున మొక్కల సుడిలో వేయాలి లేదా మోనోక్రోటోఫాస్ ఎకరాకు 320 మి.లీ., 200 లీటర్ల నీటిలోకలిపి పైరుపై పిచికారి చేయాలి.



జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న ఈవో అనిల్ కుమార్ సింఘాల్



ఈవో అనిల్‌కుమార్ సింఘాల్ నుంచి అవార్డులు అందుకుంటున్న ఎస్.కుసుమకుమారి, ఎ.శంకర్‌బాబు, తోట వేంకటేశ్వర్లు, రమణ, రమేష్, మల్లీశ్వరి, ఎస్.వేణుగోపాల్

పురాతన ఆలయాలకు పూర్వవైభవం

తితిదే ఈవో ఏకే సింఘాల్

తిరుపతి(క్రీడలు), న్యూస్‌టుడే: హైందవ సనాతన ధర్మాన్ని పరిరక్షించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పురాతన శ్రీవేంకటేశ్వర ఆలయాలను గుర్తించి వాటికి పూర్వ వైభవం తీసుకురానున్నట్లు తితిదే ఈవో అనిల్‌కుమార్ సింఘాల్ పేర్కొన్నారు. తిరుపతి తితిదే పరిపాలనాభవనంలో మంగళవారం 71వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించి వందనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎందరో వీరుల ప్రాణ త్యాగాల ఫలితంగా నేడు 71వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని జాతీయ పర్వదినంగా జరుపుకుంటున్నామన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న భారతీయులకు శ్రీనివాసుడు సకల శుభాలు కలగజేయాలని ప్రార్థిస్తున్నామన్నారు. మారుమూల ప్రాంతాల్లోని దళిత, గిరిజన, మత్స్యకార ప్రాంతాల్లో రూ.25 కోట్లతో 500 దేవాలయాలు నిర్మాణంలో ఉన్నట్లు వెల్లడించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు శతాబ్దల చరిత్ర ఉన్న పురాతన శ్రీవారి ఆలయాలను అభివృద్ధి చేయనున్నట్లు పేర్కొన్నారు. విద్యుత్తు ఉత్పత్తిలో స్వయం సమృద్ధి సాధించే దిశగా తితిదే ఆధ్వర్యంలో కోసువారిపల్లెలో సోలార్ విద్యుత్తు ప్లాంట్ ద్వారా 10 మెగావాట్ల విద్యుత్తు ఉత్పత్తికి చర్యలు చేపట్టామన్నారు. భక్తుల సౌకర్యార్థం అలిపిరి-చెర్లోపల్లె రహదారిని నాలుగులైన్లుగా మార్పుచేసేందుకు చర్యలు చేపట్టామన్నారు. తితిదే ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి తరచూ సమావేశాలు నిర్వహించి పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో తితిదే ఏవీఎస్‌వో గంగరాజు నేతృత్వంలో భద్రతా సిబ్బంది నిర్వహించిన కవాతు ఆకట్టుకుంది. ఎస్వీ ఆయుర్వేద కళాశాల, శ్రీపద్మావతి మహిళా డిగ్రీ, పీజీ కళాశాల విద్యార్థినులు ప్రదర్శించిన యోగ విన్యాసాలు సందర్శకులను ఆకట్టుకున్నాయి.

ఉత్తమ సేవలకు గుర్తింపు.. విధుల్లో ఉత్తమ సేవలను అందించిన 20 మంది అధికారులు, 137 మంది ఉద్యోగులకు అయిదు గ్రాముల వెండి డాలర్, ప్రశంసపత్రాలు అనిల్ కుమార్ సింఘాల్ అందజేశారు. పదోతరగతి, ఇంటర్‌లో ఉత్తమ ప్రతిభ కనబరచిన ఉద్యోగుల పిల్లలకు రూ.2116, రూ.1116 నగదు బహుమతులు ప్రశంసాపత్రాలు అందించారు. 34వ సనాతన ధార్మిక విజ్ఞాన పరీక్షల్లో రాష్ట్ర, జిల్లా, చెన్నై ర్యాంకర్లు 18మందికి బహుమతులు ప్రదానం చేశారు. క్షేత్రస్థాయిలో భజనల ద్వారా ధర్మప్రచారం నిర్వహిస్తున్న హిందూ ధర్మ ప్రచార పరిషత్, దాస సాహిత్య ప్రాజెక్టుల ఆధ్వర్యంలో భజన మండళ్ల గురువులకు ప్రశంసాపత్రాలు ప్రదానం చేశారు. కార్యక్రమంలో తిరుపతి జేఈవో పోలా భాస్కర్, సీవీఎస్‌వో ఆకే రవికృష్ణ, ఇతర అధికారులు ఎం.రమణనాయుడు, చంద్రశేఖర్‌రెడ్డి, బాలాజి, శివకుమార్‌రెడ్డి, శేషారెడ్డి, గౌతమి, డాక్టరు నాగేశ్వరరావు, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు



ఎస్.కృష్ణయ్య, రమేష్, నారాయణ



యోగా విన్యాసాల ప్రదర్శన



ఇండియన్ పోలీస్ మెడల్స్ అందుకున్న వారు వరుసగా.. ముప్పిశెట్టి మునిరామయ్య, డీఎస్పీ, తిరుపతి తూర్పు., ఎన్.సుబ్బారావు, డీఎస్పీ, చిత్తూరు., కరణం చంద్రశేఖర్ పిళ్లై, ఎస్సై, సీసీఎస్, తిరుపతి., బొడుగు లక్ష్మయ్య, ఏఆర్‌ఎస్సై, పోలీసు శిక్షణ కేంద్రం, తిరుపతి., కె.మొదలియార్ చక్రవర్తి, హెడ్‌కానిస్టేబుల్, కుప్పం, చిత్తూరు

ప్రతిభకు పతకం!

సీఎం చేతుల మీదుగా మెడల్స్ అందుకున్న అధికారులు

చిత్తూరు: విధి నిర్వహణలో ప్రతిభ చూపిన పలువురు జిల్లా పోలీస్ అధికారులను సేవా పతకాలు వరించాయి. మంగళవారం తిరుపతి తారకరామ మైదానంలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవంలో వీరు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ఇండియన్ పోలీస్ మెడల్స్ అందుకున్నారు. అలాగే పలు శాఖలకు చెందిన అధికారులు రివార్డులు(రూ.20వేలు), ప్రశంసాపత్రం అందుకున్నారు. మైదానంలో ప్రదర్శించిన శకటాల తరపున ఆయా శాఖల అధికారులకు ముఖ్యమంత్రి అవార్డులు అందించారు.



పలమనేరుకు చెందిన స్వాతంత్ర్య సమరయోధులు రాజన్‌కు సత్కారం చేస్తున్న సీఎం చంద్రబాబు



మొదటిస్థానంలో నిలిచిన అటవీశాఖ శకటం తరఫున ముఖ్యమంత్రి నుంచి అవార్డు అందుకుంటున్న ఆ శాఖ అధికారులు



పరేడ్‌లో అన్ ఆర్మ్‌డ్ విభాగంలో మొదటి బహుమతి సాధించిన ఎన్‌సీసీ బాలికల బృందం



పరేడ్‌లో అన్ ఆర్మ్‌డ్ విభాగంలో ద్వితీయ బహుమతి సాధించిన మాజీ సైనికుల బృందం



పరేడ్‌లో ఆర్మ్‌డ్ విభాగంలో మొదటి బహుమతి సాధించిన 16వ బెటాలియన్



ద్వితీయస్థానంలో నిలిచిన జలవనరుల శాఖ శకటం తరఫున అవార్డు అందుకుంటున్న అధికారి